కర్నూలు | నంద్యాల
వార్త
27 మే , 2023 శనివారం పేజీలు 4

ముఖ్యమంత్రి పర్యటనకు ఎలాంటి లోటపాట్లు లేకుండా చూడాలి..!

: మే 30వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి పత్తికోండ కు రాక..
: భద్రత పకడ్బందీగా ఏర్పాటు చేయాలి..
: కర్నూలు రేంజ్ డిఐజి ఎస్.సెంథిల్ కుమార్, జిల్లా ఎస్పీ

కర్నూలు క్రైమ్,మే,26,ప్రభాతవార్త ఃి మే 30వ తతేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి పత్తికోండ రాక సందర్భంగా భద్రత పరంగా పకడ్బందీగ ఏర్పాట్లు చేయాలని కర్నూలు రేంజ్ డిఐజి ఎస్ సెంథిల్ కుమార్ జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పత్తికోండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ సభా ప్రాంగణం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించారు.పత్తికోండ సెయింట్ జోసెఫ్ స్కూల్ లో రైతు భరోసా కార్య క్రమం జరగనున్న సందర్భంగా హెలిప్యాడ్,పోలీసు బందోబస్తు వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్లకు సంబంధించి సమన్వయంతో పని చేయాలని ఎలాంటి లోటుపాటు లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి బహిరంగ సభకు వచ్చే ముఖ్యమైన రహదారులను రూట్ బందో బస్తులను పరిశీలించారు.పోలీసు అధికారులకు సిబ్బందికి తగిన సూచనలు సలహాలను చేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసులు సిఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ రజనీ ఆర్డీవో మోహన్ దాసు ఎమ్మార్వో విష్ణు ప్రసాద్

సిఐలు ప్రసాద్ ఆదినారాయణ రెడ్డి రామకృష్ణా రెడ్డి మురళీ కృష్ణ తదితరులు పాల్గోన్నారు.

- పంచాయతీల ఖాతాల్లో పైసల్లేవు..!
- పంచాయతీలో ఖాళీ ఖాతా..

సర్పంచుల తలరాత..

- చేసిన అరకొర పనులకు రాని బిల్లులు..
- సర్పంచ్‌లుగా ఎందుకు గెలిచాము దేవుడా..!
- ఆర్థిక ఇబ్బందుల్లో పల్లె పెద్దలు..

పంచాయతీ సర్పంచులే ప్రథమ పౌరులు, ఒకప్పుడు పల్లెల్లో వారంటే ప్రజలు ఎనలేని గౌరవ మర్యాదలిచ్చేవారు.. గద్దెనెక్కిన వారు కూడా గ్రామాల అభివృద్ధి కోసం తాము ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామస్థుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమించేవారు.. ప్రస్తుతం పరిస్థితులు మారాయి.. పల్లె పదవుల్లోనూ రాజకీయం రంగ ప్రవేశం చేసింది.. పెద్దలుగా చెలామణి కావడాన్ని కొందరు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు.. పోటాపోటీగా హామీలు గుప్పి వస్తున్నారు.. ఓటర్లకు పంచేందుకు అప్పులు తెచ్చి ఖర్చు చేస్తున్నారు.. ఆపై అప్పుల ఊబిల్లోకి కూరుకుపోయి వాటిని తీర్చే దారి కనిపించక మానసిక ఆందోళనలో ఉన్నారు.. జిల్లాలోని పలు పంచాయతీల్లో ప్రస్తుతం ఇదే పరిస్థితి కనిపిస్తోంది.

• వివరాలు 2లో



అప్పులో..రామచంద్రా..!

కోసిగి, ప్రభాతవార్త :

ఆ వీధిలో రాజకీయ నాయకుల.. గృహాలు లేవు

- రెండు వీధిలైట్లు.. ఆరు రోజులు

మిడుతూరు, మే26, ప్రభాతవార్త ; గడపారులు గాలికి కొట్టుకుపోతుంటే గడ్డిపోచను పట్టుకునే ప్రయత్నం చేసినట్లు... ప్రతి సమస్య పరిష్కారానికి గ్రామ పంచాయతీలో నిధులు లేవని ప్రచారం తారస్థాయికి చేరుకొని కనీసం చిన్న పనులు, మరమ్మతులు చేయడానికి నిధులు నిల్ అనే పదం వాడుతున్నారు. మండలకేంద్రమైన మిడుతూరులో నడిబొడ్డున ఉన్న బస్టాండు నుంచి దూదేకుల వీధికి వెళ్లే రహదారినిలోని రెండు ప్రధాన వీధిలైట్లు వెలగక ఆరు రోజులు అవుతుంది. ఈ విషయం గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన గంటలో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇస్తూ మాటలను తూటాల్లా పేల్చి విధంగా మాట్లాడాడు. కానీ ఆరు రోజులైనా వీధిలైట్లు వెలగలేదు. ముఖ్యంగా ఆ వీధిలో రాజకీయ నాయకుల గృహాలు లేవు. కనుక పట్టించు కునే వారు లేరు. రాష్ట్ర ప్రభుత్వం సమస్య పరిష్కారా లకు ఎన్నో మార్గాలు ఏర్పాటు చేసింది. స్థానికులు స్పందనకు, డీపీఓకు, జగనన్నకు చెబుదాం వంటి ప్రయత్నాలు స్థానికులు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఒకవేళ అలా చేస్తే ఇంత చిన్న సమస్యకు ఇంతలా స్పందించాలా అంటూ స్థానికులపై అధికారుల నుంచి వ్యతిరేకత. మరింత ఒత్తిడి పెంచితే గ్రామ పంచాయ తీలో నిధులు లేవంటారు. రెండు వీధిలైట్ల మరమ్మతు లకు ఏకంగా గ్రామ పంచాయతీ నిధుల కొరత తెరపైకి వచ్చి చివరికి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిందించే స్థాయికి చేరుతుంది. గ్రామంలో మరికొన్ని ప్రాంతాల్లో కూడా వీధిలైట్లు వెలగడంలేదని సమాచారం. దీనికి సీఎం ఫేసి, జిల్లా కలెక్టర్, డీపీఓ కార్యాలయం స్పందిం చాలా... మరి ఎవరు, ఎప్పుడూ ఎలా సమస్య పరి ష్కారం చేయగలుగుతారనేది వేచి చూడాలి.

నేషనల్ హైవే..!

: ఉమ్మడి కర్నూలు జిల్లాలో మరో జాతీయ రహదారికి శ్రీకారం
: రూ.630కోట్ల హైవే పనులు ప్రారంభించిన మంత్రి, కలెక్టర్‌లు
: చెన్నై, బెంగుళూరు రెండు హైవేలను కలుపుతూ 53కి.మీ రోడ్
: బేతంచెర్ల మీదుగా నంద్యాల - డోన్ ఎన్‌హెచ్ 340బి నెంబర్ వే

డోన్, మే 26, ప్రభాతవార్త ఉమ్మడి కర్నూలుజిల్లా అమ్ములపొదిలో మరో జాతీయ ప్రాజెక్టు వచ్చి చేరింది. కర్నూలు నగరం మీదుగా వెల్తున్న రెండు ప్రధానమైన జాతీయరహదారు లను కలుపుతూ మరో జాతీయ రహ దారి నిర్మాణం పనులకు శుక్రవారం అంకురార్పణ జరిగింది. 53కి.మీ దూరంతో అటు కర్నూలునుంచి మద్రాస్, ఇటు కర్నూలునుంచి బెంగుళూర్ వెల్తున్న రెండు హైవేలను కలుపుతూ బేతంచెర్లమీదుగా నంద్యాల-సోమయాజులపల్లెనుంచి డోన్‌వరకు నూతన జాతీయరహదారి 340బి నెంబర్‌తో ఏర్పాటుకానున్న పనులను 630కోట్ల రూపాయలతో చేపడుతున్నారు. ఇంత పెద్ద ప్రాజెక్టు పనులను రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి బుగ్గన రాజారెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూద్‌లు డోన్‌సమీపంలోని మార్కెట్‌యార్డు వద్ద భూమిపూజ చేపట్టి ప్రొక్లైన్ నడుపుతూ పనులకు హైవే అధికారుల పర్యవేక్షణలో శ్రీకారం చుట్టారు. కర్నూలు - నంద్యాల మధ్యనవున్న సోమయాజులపల్లె హైవేనుంచి బేతంచెర్ల, రంగాపురం, మల్కాపురం మీదుగా డోన్ సమీపంలోని కర్నూలు-బెంగుళూరు హైవేను కలుపుతూ 53కి.మీ దూరంతో ఈ జాతీయరహదారి నిర్మాణం జరుగు తుంది. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ద్వారా అనేక పర్యాయాలు ఈ హైవేకోసం వినతిపత్రాలను సమర్పించి గత ఏడాది కొత్త హైవేకు ప్రభుత్వ గెజిట్‌ను (రాజపత్రం)కూడా విడుదల చేయించుకోవడంలో మంత్రి బుగ్గన సఫలీకృతులయ్యారు. కేవలం ఏడాది వ్యవధిలోనే నిదులను ఏకంగా రూ.630కోట్లు విడుదల చేయించు కోవడంతోపాటు టెండర్‌నుకూడా పూర్తిచేసి పనులను ప్రారంభించి తన అభివృద్ధి ఖాతాలో మంత్రి బుగ్గన మరిచిపోలేని మరో కలికితురాయిలాంటి 630కోట్ల జాతీయ ప్రాజెక్టును తన రికార్డులో నమోదు చేసుకున్నాడు. ఈ పనులను జాతీయ రహదారి ఇఇ ఇంద్రజ, ఎఇ ఫణిల పర్యవేక్షణలో

అధికారులు, పార్టీ నాయకుల సమక్షం లో అట్టహాసంగా భూమిపూజచేపట్టి పనులను ప్రారంభించారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ సప్తవైల రాజేష్, ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, జడ్పీటిసి బద్దల రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, వైస్ ఎంపిపి ఎర్రిస్వామి, మీట్ కార్పోరేషన్ స్టేట్ చైర్మన్ శ్రీరాములు, ఈడిగ కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ టిఇ కేశవయ్యగౌడ్, వైకాపా నాయకులు కమతం భాస్కర్‌రెడ్డి, మెట్టుపల్లి వెంకటేశ్వరరెడ్డి, మాజీ సింగిల్‌విండో చైర్మన్ గడ్డం భువనేశ్వరరెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబులాపురం మదన్‌మోహన్, ఎంపిటిసి సభ్యులు ఓబులాపురం సుదాకర్, మున్సిపల్ కౌన్సిలర్లు ఆర్ట్ రమణ, దారా హరినాథరెడ్డి, రైల్వే నాగేంద్ర, వెంకటరాముడు, సింగిల్‌విండో చైర్మన్ తిరుమలరెడ్డి, వైకాపా నాయకులు ఆర్‌యి రాజవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

వెలవెలబోయిన హైవే పనుల భూమి పూజ: ఇదిలావుండగా 630కోట్లరూపాయలతో చేపట్టనున్న నేషనన్ హైవే పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఎంతో అట్టహాస, ఆర్భాటంగా నిర్వహించాల్సిందిపోయి ఆ శాఖ తూతూచంత్రంగానే చేపట్టి ముగించేసింది. పార్టీ సైతం ఆ కార్యక్రమానికి నాయకులను, ప్రజాప్రతినిధులను, కార్యకర్తలను సమీకరించడంలో కొరవడిన సమన్వయ లోపం కారణంగా జనంలేక కార్యక్రమం వెలవెలబోయినట్లైంది.

కొనసాగుతున్న అవినాష్.. బెయిల్ విచారణ..!

- సీబీఐ విచారణలోనే లోపాలున్నాయన్న అవినాష్ న్యాయవాదులు
- ఇంప్లీడ్ అయిన వివేకా కుమార్తె సునీత తరపు వాదనలు
- ఇప్పటివరకు ఎందుకు అరెస్టు చేయలేకపోయారంటూ ప్రశ్న
- సమయాభావంతో సిబిఐ వాదనలు మరుసటి రోజుకు వాయిదా
- నేడు కోర్టు నిర్ణయం వచ్చే అవకాశం
- కర్నూలులో నడిచిన హైడ్రామాకు తెర

కర్నూలు, మే 26, ప్రభాతవార్త : ఇది ఇలా ఉండగా కర్నూల్‌లో వారం రోజులుగా కొనసాగిన హైడ్రామా శుక్రవా రం ఉదయంకు తెరపడింది. లక్ష్మమ్మ ఆరోగ్యం మెరుగ్గానే ఉందని మరింత మెరుగైన చికిత్స అందించేం దుకు హైదరాబాదుకు తరలిస్తున్నామని అవి నాష్ ప్రకటించారు. అంతేకాక తన తల్లి ఆరోగ్యం బాగుండాలని కోరుకున్న కర్నూలు ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

అవినాష్ రెడ్డి బెయిల్ విషయంలో రోజురోజుకు ఆసక్తి పెరిగిపోతుంది. వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డిని సిబిఐ విచారిస్తోంది. అయితే విచారణ పేరుతో పిలిచి అరెస్టు చేస్తారన్న ఉద్దేశంతో అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోర్టును ఆశ్రయించారు. చాలా మలుపుల తర్వాత శుక్రవారం ముందస్తు బెయిల్‌పై విచారణ జరిగింది. వివేక హత్య కేసులో సిబీఐ ఇంతకాలం చేసిన విచారణలో లోపాలు ఉన్నాయని అవినాష్ తరఫున వాదించారు. ఆ కేసులు మొదట స్టేట్‌మెంట్ ఇచ్చిన రంగన్న అనే వ్యక్తి విచారణ నుండి

ఎంపీ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ అంశంలో వాదనలు కొనసాగుతూ ఉన్నాయి. ఆయన బెయిల్ పై సాధారణంగా నెలకొన్న ఆసక్తిని తాజా జాప్యం మరింత పెంచుతోంది. గురువారం జరగాల్సిన విచారణ శుక్రవారం ఉదయానికి వాయిదాపడింది. వాదనలు ప్రారంభం కాగానే అవినాష్ తరపున ఆవదులు చాలా సమయం తీసుకున్నారు. తర్వాత సిబిఐతో పాటు ఇంప్లీడ్ అయిన వివేకానంద రెడ్డి కుమార్తె సునీత తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. అంతటితో సమయం మీరిపోయింది. దీంతో సిబిఐ వాదనలు విన్పించే అంశాన్ని శనివారానికి వాయిదా వేశారు.

తాజా సంఘటనల వరకు అవినాష్ న్యాయవాదులు కోర్టుకు వివరించారు. ఇందులో సిబిఐ అధికారులు ఈ కేసును సెన్సేషనల్ గా చిత్రీకరించేందుకు ప్రయ త్నించారు తప్ప చేయాల్సిన విచారణ చేయలేదని కోర్టుకు విన్నవించారు. అంతేగాక ముఖ్యంగా అవినాష్ రెడ్డిని ఇంతవరకు విచారిస్తున్నారు తప్ప ఆయనను దొషిగా ఎక్కడ పేర్కోనలేదని కోర్టుకు వివరించారు. అవినాష్ రెడ్డిపై ఇప్పటివరకు ఎలాంటి చార్జెస్ ఫ్రేమ్ చేయలేదని వివరించారు. కేవలం ఆయన విచారణలో ఆయన చెప్పే విషయాల ఆధారంగా ఆయనను దొషి గా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతోంద న్నారు. కావున ఆయన విచారణకు సిద్ధంగా ఉన్నారని ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరయ్యేందుకు

2లో

పర్యావరణ పరిరక్షణపై ప్రజలను చైతన్యవంతులను చేయాలి

- ప్రతిఒక్కరు పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించాలి : జాయింట్ కలెక్టరు

నంద్యాల, మే 26, ప్రభాతవార్తఃి పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని అందుకోసం ప్రజలను చైతన్య వంతులను చేయాలని జిల్లా జాయింట్ కలెక్టరు టి నిశాంతి అధికారులను అదేశించారు. నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లోని విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం పర్యావరణ పరిరక్షణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని జాయింట్ కలెక్టరు నిర్వహిం చారు. సమావేశంలో జేసీ మాట్లాడుతూ ప్రతిఒక్కరు పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించినప్పుడే ఆరోగ్యవంతమైన సమా జాన్ని నేలకోల్పేందుకు వీలవుతుందని పేర్కొన్నారు. జూన్ 5వ తేదిన పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 27 నుంచి జూన్ 5వ తేది వరకు గ్రామ, మండల స్థాయిలో ర్యాలీలు నిర్వహించి ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని అధికారులను అదేశించారు. పంచాయి తీరాజ్, ఆరోగ్య, మున్సిపల్, పర్యావరణ శాఖల అధికారులు కార్యచరణ ప్రణాళిక రూపొందించి శనివారం లోపు డిఆర్వోకు పంపాలని అదేశించారు. అలాగే వీధి కొళాయిల నుంచి వచ్చే వృధా నీటిని అరికట్టాలని, ఎప్పటికప్పుడు మురికి కాల్వను శభ్రపర చాలని, ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించాలని, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలకు ఈ-ఆఫీసు ద్వారా ఫైల్స్ పంపుతూ పేపర్ వృదాను అరికట్టాలని అధికారులకు సూచించారు. ఈసమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి పుల్లయ్య, పంచాయితీరాజ్, ఆరోగ్యశాఖ, మున్సిపల్, పర్యావరణ, గ్రామీణ, నీటి సరఫరా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పెళ్లివేడుకలో విషాదం..!

: నీటికుంటలో పడి ఇద్దరు మహిళలు,బాలుడు మృతి

ఎమ్మిగనూరు, మే26 ప్రభాతవార్త: పెళ్లివేడుకలకు వచ్చి నీటకుంటలో పడిన బాలుడుని చూసి కాపాడుబోయి ఇద్దరు మహిళలు పడి అనంతలోకాలకు వెళ్లిన వారిని చూసి కన్నీటా విషాద చాయలు అలుముకున్నాయి. వివరోలోకి వెళ్లితే ఎమ్మిగనూరు మండల పరిదిలోని సిరాలదొడ్డి గ్రామంలో మాదిగ గోకారి భాష కుమారిడి తిరు పెళ్లి వేడకులకు వచ్చారు, దేవనకోండ మండల పరిదిలోని వరిముక్కల గ్రామానికి చెందిన తిక్కయ్య బార్య మరియమ్మ(27) గోనేగండ్ల మండలమలోని చిన్నమద్రివీడు గ్రామానికి చెందిన ప్రకాశ్ బార్య సలోమి(25),హెచ్చ్ కైరవాడి గ్రామానికి చెందిన లోకేష్(5) శుక్రవారం బట్టలు ఉతకడానికి వచ్చిన మహిళలు, బాలుడు మహిళలు వారు పనులు చేసుకోంటు ఉన్న సమయంలో బాలుడు అకస్మకంగా నీటి కుంటలో పడ్డాడని తెలుసుకోని వెంటనే మహిళలు కాపాడబోయి వారు మునిగిపోయారు, అలగే వారితో పాటు ఇద్దరు మహిళలు కూడా వారిని కాపాడబోయి నీటిలో పడిన వారిని గట్టుపైన ఉన్న పిల్లలు

చీర వేసి లాగారు ముగ్గురు నీటి కుంటలో పడిన వారు మృతి చెందారు. విషయం తెలుసుకోన్న కుంటుబ సభ్యులు వెంటేనే సంఘటన స్థలనికి చెరుకోని నీటి కుంటలో పడిన వారిని బయటకి తీయగా వారు మృతి చెందిన వారిని చూసి గ్రామంలోని ప్రజలు కన్నీరు మున్నిరు చెందారు. పోలీసుల సంక్షలో ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టమార్టం నిర్వహించి కేసు నమోదు చేసుకోన్నారు. ప్రభుత్వ వైద్యశాల నందు డిఎస్పి సీతారమయ్య మృతి చెందిన వారిని పర్యవేక్షించారు.

అప్పర్ భద్రతో రాయలసీమ ప్రాజెక్టులకు ముప్పు..

: సీమ ద్రోహుల్లారా ఇకనైనా కళ్లు తెరవండి- బైరెడ్డి

జూపాడు బంగ్లా, మే 26 ప్రభాతవార్త నిత్యం కరువు కాటకాలకు గురయ్యే రాయలసీమ ప్రాంతంలో తుంగభద్ర దిగువ కాలువ, ఎగువ కాలువ, కెసి కెనాల్ కింద వున్న ఆయకట్టును సంక్షోభంలో నెట్టేలా కర్నాటక ప్రభుత్వం చేపట్టిన అప్పర్ భద్ర ప్రాజెక్టు వల్ల సీమ ఎడారిగా మారబోతుందని, రాయలసీమ ద్రోహుల్లారా ఇకనై కళ్లుతెరవండని రాయసీమ స్టీరింగ్ కమిటీ చైర్మెన్, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేరరెడ్డి అన్నారు. జూపాడుబంగ్లా మండలంలోని మండ్లెం గ్రామంలో రైతులు చేపట్టిన జలదీక్షకు బైరెడ్డి సంఫీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమకు నీళ్లు ఎలా ఇవ్వాలో నా దగ్గరకు రండి పాఠాలు చెబుతా..కూత వేటు దూరంలో కృష్ణా నది ఉన్నప్పటికి మండ్లెం గ్రామ రైతులకు సాగు నీరు ఇవ్వకపోవడంపై ఆయన పాలకులపై నిప్పులు చెరిగారు.ఎగువ భద్ర నిర్మాణం వల్ల రాయలసీమకు శాపంగా

2లో

"వార్త" సేవలు అభినందనీయం - టీజీ

కర్నూలు, మే 26, ప్రభాతవార్త : సమాజానికి "వార్త" దినపత్రిక అందిస్తున్న సేవలు అభినందనీయమని ప్రముఖ పారిశ్రామికవేత్త, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. "వార్త" దినపత్రిక 27వ వార్షికోత్సవ సంచికను టీజీ వెంకటేష్ ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్త దినపత్రిక ప్రారంభమై 27 సంవత్సరాలు పూర్తయిందని... ప్రారంభం నుంచి ఒకే విధమైన పంథాతో ముందుకు సాగుతూ సమాజ హితానికి తోడ్పడుతుందన్నారు. వార్త పత్రికలో వచ్చే కథనాలు ఎందరో బాధితులకు ఊరట కలిగించాయని... అధికారుల పరిపాలన విషయంలో సహకరించాయని.... నాయకులకు దిక్సూచిగా నిలిచాయని అన్నారు. ముఖ్యంగా ఏ వర్గానికి ప్రత్యేకత చూపకుండా అన్ని వర్గాలకు సమానత్వం చాటుతూ వార్తా పత్రిక ముందుకు సాగుతుంది అన్నారు. ఇదే విధంగా సమాజానికి మరింత సేవ చేస్తూ దినదినాభివృద్ధి చెందాలని ఆయన అభిలషించారు. ఈ

కార్యక్రమంలో వార్త కర్నూలు జిల్లా యూనిట్ బ్రాంచ్ మేనేజర్ మధుసూదన్ రావు, అడ్వర్టైజ్‌మెంట్ ఇంచార్జ్ శ్రీనివాస్, స్టాఫ్ రిపోర్టర్ ప్రకాష్, రిపోర్టర్ వెంకటేష్, ఫోటో జర్నలిస్ట్ రఫీ తదితరులు పాల్గొన్నారు

అప్పలో రామచంద్రా..!

(మొదటి పేజీ తరువాయి) :

రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చింది.. ఈ క్రమంలో గ్రామ సచివాలయ, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, డిజిటల్ గ్రంధాలయం, అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన నూతన భవన నిర్మాణాలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిధులు మంజూరు చేసింది.. మూడేళ్ల క్రితం పనులు ప్రారంభించినప్పటికీ బిల్లుల చెల్లింపు సక్రమంగా ఉండటం లేదు..ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది జనవరి నుంచి రూ.50 కోట్ల మేర బిల్లులు ఇలా అపరిష్కృతంగా ఉన్నాయి.. వీటిలో ఎక్కువ మంది బాదితులు అధికార పార్టీకి చెందిన సర్పంచులతో పాటు, స్థానిక నాయకులే కావడం గమనార్హం..

అప్పులు తెచ్చి..ఎన్నికల్లో గెలిచి:

ఉమ్మడి కర్నూలు జిల్లాలో అధ్వాన పారిశుద్ధ్యం, గుంతలు పడిన రహదారులు, అస్తవ్యస్తంగా మురుగు కాలువలు, తాగునీటి వెతలు, వెలగని వీధిదీపాలు, ఇలా పల్లెల్లో సమస్యలు కోకొల్లలు.. వీటన్నింటిని పరిష్కరిస్తాం..పల్లె అభివృద్ధిని పట్టాలెక్కిస్తామంటూ 2021 ఫిబ్రవరిలో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు హామీలు గుప్పించారు.. కొన్ని చోట్ల పాలక వర్గాలు ఏకగ్రీవం అవగా.. మిగతా వాటిల్లో గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు నాయకులు..

అప్పుల్లో రామచంద్రా..:

పల్లెల్లో పారిశుద్ధ్యం, వీధిదీపాలు, తాగునీటి పథకాల నిర్వహణ వంటి ఇతరత్రా పనులకు ఎక్కువ శాతం మంది సర్పంచులు అప్పులు తెచ్చి ఖర్చులు చేసారు.. ఇలాంటి పరిస్థితుల్లో కనీస సమాచారం లేకుండా 2021 నవంబరులో పంచాయతీలకు చెందిన 14వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా ప్రభుత్వం వెనక్కి తీసుకుంది.. గతేడాది సెప్టెంబరులో 15వ ఆర్థిక సంఘం నిధులు రాగా వాటిని విద్యుత్తు బిల్లుల బకాయిలతో పాటు, క్లాప్ మిత్రలకు జీతాలు చెల్లించాలని సర్పంచులకు, కార్యదర్శులకు ప్రభుత్వం ఒత్తడి తెచ్చింది.. దీంతో అరకొరగా ఉన్న నిధులను చెల్లించారు.. పల్లె ఖాతాలో నిధులు జీరోగానే మిగిలాయి.. ఉన్న కాస్తా నిధులకు సంబందించి గత ఏడెనిమిది నెలలుగా ఖజానాశాఖ ఆంక్షలు కొనసాగిస్తోంది..

విడుదల కాని నిధులు:

పంచాయతీలు రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకు గ్రామాభివృద్ధికి ఖర్చు చేసిన ఉదాంతాలున్నాయి.. ఆ తరువాత బిల్లులు వస్తాయనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన కొన్ని పనులకు లక్షలాది రూపాయల నిధులు ఖర్చు చేసారు.. అందుకు కొందరు సర్పంచులు నెలకు రూ.2 నుంచి 3 రూపాయల వరకు వడ్డీ చొప్పున అప్పులు తెచ్చారు.. ఏళ్ల తరబడి బిల్లులు రాకపోవడంతో వడ్డీలు పెరిగి అప్పుల ఊబిలోకి కూరుకుపోయారనే చెప్పవచ్చు.. అప్పులిచ్చిన వారికి సమాధానం చెప్పలేక ముఖం చేటేస్తున్నారు.. ఎందుకు ఎన్నికయ్యామురా దేవుడా అంఱు మధన పడుతున్నారు.. మరి కొందరికి ఇంట్లో కుటుంబ సభ్యుల మధ్య గొడవలు తలెత్తుతున్నాయి.. మరోపక్క సార్వత్రిక ఎన్నికలు సమీపించడంతో బిల్లులు రాకుంటే ఏమి చేయాలని, మానసికంగా ఆందోళనలో సర్పంచులు ఉన్నారు..

అటు మళ్లింపులు.. ఇటు ఆంక్షలు:

పల్లెల్లో జరిగిన అభివృద్ధి పనులకు సంబందించి పెద్ద మొత్తానికి బిల్లు పెఇతే జమ కావడం లేదు. చిన్నపాటి పనికి కూడా ఖాతాల్లో పైసలు లేని పరిస్థితి తయారైంది.. మరోపక్క పల్లెల్లో ఎలాంటి పనులు చేపట్టలేకపోయామని సర్పంచులు వాపోతున్నారు.. అదే సమయంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బిల్లులను సైతం పాలక వర్గాలతో సంబందం లేకుండా ఇప్పటికే విడతల వారీగా జమ చేసుకున్నారు.. ఇంకా విద్యుత్తు బకాయిలు ఉండటంతో ఇంటి పన్నుల రూపంలో వచ్చిన సాధారణ నిధులను కూడా జమ చేయాలని అధికారులపై ఒత్తడి ఉన్నట్లు తెలుస్తోంది.. పల్లె ఖాతాలు ఖాళీ కావడంతో కొన్ని చోట్ల పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు కూడా చెల్లించలేని దుస్థితి ఏర్పడింది..రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతో దోహద పడుతుందని, సర్పంచులుగా తాము ఉన్న ఊరిని బాగు చేసుకోవాలనే దృఢ సంకల్పంతో ఉండి గెలిచిన సర్పంచులకు మొండి చేయి చూపిస్తోంది ఈ ప్రభుత్వం.. ఇప్పటికైన గ్రామ స్వరాజ్య స్థాపనకు కంకణం కట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామాలపై దృష్టి సారించి అభివృద్ధికి నిధులు మంజూరు చేసి గాంధీజి కన్న కలలను సాకారం చేస్తాడని అందరు విశ్వాసిద్దాం..

కొనసాగుతున్న అవినాష్.. బెయిల్ విచారణ..!

(మొదటి పేజీ తరువాయి) :

సిద్ధమేనని కావున ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోర్టును అభ్యర్థించారని వైఎస్ వర్గీయులు వివరించారు. ఇది ఇలా ఉండగా ఈ కేసులో సిబీఐతో పాటు వివేకానంద రెడ్డి కుమార్తె సునీత తరపు న్యాయవాదులు కూడా వాదనలు విన్పించారు. వారి వాదనలో ప్రధానంగా ఇప్పటివరకు సిబిఐ ఎందుకు అరెస్టు చేయలేకపోయింది... విచారణకు వచ్చిన ప్రతిసారి ఎందుకు పంపించారు తెలియాల్సి ఉందన్నారు. అంతేగాక వారం రోజులు కర్నూలులో హై డ్రామా కొనసాగితే ఎందుకు అరెస్టు చేయలేకపోయారని ప్రశ్నించారు. అరెస్టు చేసేందుకు సిబిఐకి చేతకాలేదా లేక అవినాష్ రెడ్డిని అరెస్టు చేయడానికి సాధ్యపడనంత పరిస్థితులు ఉన్నాయా అని ప్రశ్నించారు. అదే వాస్తవమైతే వారం రోజులుగా ఎదురుగా ఉన్న మనిషిని అరెస్టు చేయలేని సిబిఐ బెయిల్ ఇస్తే తర్వాత అరెస్టు చేయలేదు.... కావున బెయిల్ ఇవ్వొద్దు అని సునీత తరపు లాయర్లు వాదించారు. ఈ వాదనలతో చాలా సమయం గడిచిపోయింది ఇక సీబీఐ తరపు న్యాయవాదులు వాదనలను మరుసటి రోజు వింటామని కోర్టు వాయిదా వేసింది. దీంతో అవినాష్ రెడ్డి శనివారం బెయిల్ ఎపిసోడ్ శనివారం ఉదయానికి వాయిదా పడింది.

హైదరాబాద్ పరిస్థితి ఎలా ఉండగా కర్నూలులో వారం రోజులుగా కొనసాగిన హై డ్రామ హఠాత్తుగా ముగిసిపోయింది. ఏం జరిగింది, ఇంకేం జరుగుతోంది అనే అయోమయంలో స్థానికులు ఉండిపోయారు. శుక్రవారం ఉదయం సుమారు పది గంటల సమయంలో ఆస్పత్రి వద్ద కొంత హడావిడి నెలకొంది. అవినాష్ తల్లిని తీసుకుని ఆసుపత్రి బయటకు వచ్చారు. అక్కడి వాహనంలో ఆమెను ఎక్కించిన తర్వాత అక్కడ ఉన్న ప్రజలకు, మీడియాకు ఆయన అభివాదం చేశారు, తన తల్లి ఆరోగ్యం ప్రస్తుతానికి నిలకడగా ఉందని మరింత మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తరలిస్తున్నామని చెప్పారు, కాగా తన తల్లి ఆరోగ్యం బాగుండాలని కర్నూలు ప్రజలు కోరుకున్నారని అందుకు కర్నూలు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. తర్వాత అవినాష్ వాహన శ్రేణి అక్కడి నుంచి బయలుదేరి హైదరాబాద్కు వెళ్ళిపోయింది. వారం రోజులుగా విశ్వభారతి ఆసుపత్రి ప్రాంతమంతా హడావిడిగా ఉండి ఒక్కసారిగా హై డ్రామాకు తెరపడటంతో ఆ ప్రాంతమంతా బోసిపోయినట్లు అయిపోయింది. ఏది ఏమైనా తిరిగి అక్కడ ప్రశాంత వాతావరణం నెలకొంది అని చెప్పవచ్చు. ఇది ఇలా ఉండగా శుక్రవారం కర్నూలుకు వచ్చిన ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కేఏ.పాల్ కర్నూల్ లోనే ఉన్నారు. శుక్రవారం ప్రెస్ మీట్ పెట్టి మరో మారు అవినాష్ ఎపిసోడ్‌పై మాట్లాడారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో సీఎం జగన్‌ను ఆయన సతీమణి భారతిని ఇరికించే ప్రయత్నం జరుగుతుందన్నారు. నిర్దోషులను దోషులుగా చిత్రీకరించకూడదని ఆయన పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చి కర్నూల్లో బసచేసిన నాయకులు, కార్యకర్తలు శుక్రవారం మధ్యాహ్నానికి కర్నూలు విడిచి వెళ్లిపోయారు. కర్నూల్లోని నాయకులు హమ్మయ్య అంటూ ఊపిరిపీల్చుకొని అందరూ రిలాక్స్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఏది ఏమైనా అవినాష్ రెడ్డి హైడ్రామాతో కర్నూలు నగరంలో నెలకొన్న ఉద్రిక్తత తొలగిపోయింది

అప్పర్ భద్రతో రాయలసీమ ప్రాజెక్టులకు ముప్పు..

(మొదటి పేజీ తరువాయి) :

మారబోతుందని, రెండు రాష్ట్రాల సిఎంలు స్పందించి ఎగువ భద్ర నిర్మాణాన్ని ఆపాలని ఆయన కోరారు. రాయలసీమ ప్రాంత ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన నాయకులు సీమ అభివృద్ధిని విస్మరిస్తున్నారని విమర్శించారు. 2014 సంవత్సరంలో రాయలసీమ కోసం పాదయాత్ర, బస్సు, ట్రాక్టర్ యాత్రలు చేశామన్నారు. తాను ముతక బనియని వేసుకుని ట్రాక్టర్ నడుపుతుంటే చూసి నవ్విన సీమ నాయకుల్లారా ఇపుడు సీమకు జరుగుతున్న అన్యాయంపై పెదవి విప్ప పోవడం విచారకరమన్నారు. విదర్భ కంటే సీమ వెనుక బడిందన్నారు. సీమకు నీళ్లు ఇవ్వకుండా ఓట్లకు రావ్వద్దని ఆయన నాయకులను హెచ్చరించారు. రాయలసీమకు ఉరి తాడు వేసి రెండు రాష్ట్రాలకు నీళ్లు తరలించుకుని పోవడంపై ఆయన మండిపడ్డారు. ఏరుదాటేంత వరకు బోటు మల్లయ్య..ఏరుదాటక బోడి మల్లయ్య అన్నట్లుగా రాయలసీమ దుస్థితి వుందన్నారు. సీమ నుండి ముఖ్యమంత్రులుగా గద్దెనెక్కిన నాయకులు సీమ అభివృద్ధికి ఏమి చేశారని ఆయన ప్రశ్నించారు. డిగ్రీలు చదివిన విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు లేక నేడు హోటళ్లలో కప్పులు కడుగుతుంటే సీమ నాయకులకు సిగ్గుగా లేదా అన్నారు. సినిమాల వల్ల కూడా సీమకు పెట్టుబడులు రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ ప్రాజెక్టులకు పోలవరం మాదిరి జాతీయ హోదా ఎందుకు కల్పించడం లేదన్నారు. కరువు ప్రాంతం నుండి సీమను దూరం చేయాల్సిన నాయకులు భూకబ్జాలు, ఇసుక దందాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాయల సీమకు న్యాయం చేయకపోతే పౌరసత్వాన్ని రద్దు చేయండని డియాండ్ చేశారు.నీళ్లు,నిధులు,నియామకాల సాధన కోసం ఈ నెల 28 వ తేదిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రాయలసీమ వెనుకుబాటు తనంపై ఢిల్లీ వీధులు దద్దరిల్లి పోయేలా తమ గళాన్ని విన్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి నాగేశ్వరరావు, విశ్వనాథరెడ్డి, శివ చంద్రుడు,తిరుమలరావు, గుణ శేఖరెడ్డి, షర్ఫుద్దీన్, సిపిఐ పార్టీ జిల్లా నాయకులు రమేష్, రైతులు పాల్గొన్నారు.

గోనెగండ్లలో నీటి శుద్ధి కేంద్రంను ప్రారంభించిన అధికారులు

గోనెగండ్ల మే 26 ప్రభాతవార్త : గోనెగండ్లలోని ప్రజలకు వేసవి కష్టాలు తీర్చాలని గత 20రోజుల క్రితం స్పందన కార్యక్రమంలో సమస్యలతో కుడిన వినతి పత్రాని తహశీల్దార్ కార్యాలయంలోని తహశీల్దార్ వేణుగోపాల్‌కు అందజేశారు.అధికారులు స్పందించి నిరుపయోగంగా ఉన్న నీటి శుద్ధి కేంద్రంను రూ.30వేలతో మరమ్మతులు చేపట్టారు..గోనెగండ్ల గ్రామ మేజర్ పంచాయతీ పరిధిలోని వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి ప్రజలకు రూ. 5 నాణెం వేసి 20లీటర్ల నీటిని పొందే విధంగా యంత్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సంఘాల నాయకులు గద్వాల రవికుమార్‌నాయుడు,మహేష్,మునిస్వామిగౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు తాగునీటి శుద్ధి కేంద్రం నుండి రూ.5 నాణెంకు 20లీటర్ల నీటిని అందిస్తురని అన్నారు.నిరుపయోగంగా ఉన్న తాగునీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించాలని ప్రజాల నుండి వేయ్యి సంతకాల సేకరణ చేసి ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేశారని వారు తెలిపారు.తాగునీటి శుద్ధి కేంద్రంను ప్రారంభించినందుకు గ్రామ ప్రజల హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సాధిక్,దుర్గా,సూరి,వెంకటేష్‌రెడ్డి,బజారి,ముని,రాముడు,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పాఠకుల హృదయాలలో నిలిచిన వార్త

ఎమ్మిగనూరు మే 26 ప్రభాతవార్త : పాఠకుల హృదయాలలో నిలిచిన వార్త 27వ వార్షికోత్సవ పుస్తకాలను ఎమ్మిగనూరు డీఎస్పి సీతారామయ్య,పట్టణ సిఐ మధుసూధన్,రూరల్ సిఐ మోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ముందుగా నూతన డిఎస్పి సీతారామయ్యను వార్త పిసి ఇంఛార్జి రామకృష్ణ శాలువ కప్పి,పూలమాల వేసి సత్కరించారు.ఈ సందర్భంగా డిఎస్పి సీతారామయ్య మాట్లాడుతూ వార్త 27వ వార్షికోత్సవం పుస్తకాలను మా చేతులు మీదుగా ఆవిష్కరించడం చాల సంతోషంగా ఉందని తెలిపారు.అదేవిధంగా సిఐలును సన్మానించారు.ఈకార్యక్రమంలో క్రైం రిపోర్టర్ నాగరాజు,నందవరం రిపోర్టర్ ఉపేంద్రరెడ్డి జావీద్,గోనెగండ్ల వార్త షఫి పాల్గొన్నారు.

కౌలు కార్డు యజామానికి,కౌలుదారుఇన మధ్య ఓప్పంద పత్రము మాత్రమే

క్రిష్టిపాడు(కోవెలకుంట్ల) మే 26,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం కౌలుదారులకు జారీ చేస్తున్న కౌలు కార్డు పొలం యజమానికి కౌలుదారుని మధ్య ఓప్పంద పత్రము మాత్రమేని గ్రామ విఎఎ రంగారెడ్డి చెప్పారు. శుక్రవారము దొర్నిపాడు మండలంలోని క్రిష్టిపాడు గ్రామంలో సర్పంచు బోరెడ్డి శివరామిరెడ్డి అధ్యక్షతన కౌలు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భముగా విఎఎ రంగారెడ్డి మాట్లాడుతూ కౌలుదారునికి ఇచ్చే కార్డుతో పొలం యజమాజనక ఎలాంటి ఇబ్బందులు ఉండని చెప్పారు.

బడిఈడు పిల్లలను గుర్తించండి...

- బడిఈడు పిల్లలు బడిలోనే ఉండేలా చూడండి

- ఏపీ సమగ్రశిక్ష జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ వేణుగోపాల్

కౌతాళం, మే26, ప్రభాతవార్త ; బడిఈడు పిల్లలను గుర్తించి బడిలో ఉండేలా అధికారులు చూడాలని ఏపీ సమగ్రశిక్ష జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ వేణుగోపాల్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం కౌతాళంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన సీఆర్‌పీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో బడిఈడు పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమంలో ఎవరూ నిర్లక్ష్యం చేయరాదన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా సమగ్ర బడిబయట పిల్లల సర్వే జరుగుతుందన్నారు. ఐదు సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల వయస్సు గల బడిబయట పిల్లలకు సంబంధించి సమగ్ర సర్వేలో అందరూ పాల్గొనాలన్నారు. కౌతాళం మండలంలో సర్వే విషయంలో అట్టడుగు స్థానంలో ఉందన్నారు. సీఆర్‌పీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. కోసిగి, కౌతాళం మండలాల్లో బడిబయట ఉన్న పిల్లల సంఖ్య అధికంగా ఉందని, అందరూ సమిష్టిగా కృషి చేస్తే తప్పా సమస్య పరిష్కారం కాదన్నారు. ఇప్పటికే సర్వే చేయని వలంటీర్లను గుర్తించి రాతపూర్వకంగా ఫిర్యాదు తీసుకొని చర్యల నిమిత్తం నివేదిస్తామన్నారు. జిల్లావ్యాప్త సర్వే పూర్తి అయిన అనంతరం ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ ప్రారంభించ బోతున్నామని చెప్పారు. 27న కోసిగిలో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ సావేశంలో ప్లానింగ్ కో-ఆర్డినేటర్ మారుతి, సునీత తదితరులు పాల్గొన్నారు.

పాఠకుల హృదయాలలో నిలిచిన వార్త

గోనెగండ్ల మే 26 ప్రభాతవార్త : పాఠకుల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న జాతీయ తెలుగు దిన పత్రిక అని గోనెగండ్ల మండల ఇన్‌చార్జి ఎంపీడీవో,యువోపిఆర్‌డి నాగేష్,ఎపీవో మహమ్మద్ బాషా,ఇసి ఉస్మాన్‌బాషా,పంచాయతీ కార్యదర్శిలు బి.వెంకటేశ్వర్లు,సతీష్,కిరణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం నందు 27వ వార్త వార్షికోత్సవ పుస్తకం ఆవిష్కరణ చేశారు.అలాగే పంచాయతీ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు వార్త పుస్తకంను ఆవిష్కరిచడం జరిగింది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజల సమస్యలపై వార్తలు రాసి వాటిని పరిష్కరించే దిశగా వార్త తీసుకేళ్తుందన్నారు.అక్షరం ఆయుధంగా నిజాలు నిర్భయంగా ప్రజల ముందుకు వార్త తీసుకొస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రహిమాన్, మధు,మలాంగ్,సచివాలయం ఉద్యోగి విరుపాక్షియ్య,టీడీపీ నాయకులు భారతం రహంతుల్లా, రఫి, గోనెగండ్ల వార్త విలేకరి నాయక్ మహమ్మద్ షఫిభాషా పాల్గొన్నారు.

నాణ్యత లేని మందులను విక్రయిస్తే సీజ్ చేస్తాం

ప్యాపిలి మే26(ప్రభాతవార్త): రైతులకు నాణ్యత లేని రసాయనిక మందులు, ఎరువులను విక్రయిస్తే షాపులను సీజ్ చేస్తామని ఆత్మకూరు ఏడిఏ బి.ఆంజనేయ హెచ్చరించారు. మండల కేంద్రమైన ప్యాపిలిలోని ఎరువులు, పర్టిలైజర్స్ షాపులలో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుమిత్ర పర్టిలైజర్స్ షాపులో తనిఖీ చేసి రూ1,59,750ల విలువ చేసే విత్తనాలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఎరువులు, విత్తనాలను కోనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని సూచించారు. విత్తనాలు, ఎరువుల అమ్మకాలను రికార్డులలో సక్రమంగా నమోదు చేయాలని కోరారు. నాణ్యత లేని ఎరువులను, విత్తనాలను వి క్రయించిన షాపుల లైసెన్స్‌లను రద్దు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి షేక్షావలి పాల్గొన్నారు.

పెరిగిన దేవాలయ భూముల కౌలు ఆదాయం

గడివేముల, మే26, ప్రభాతవార్త ; మండలంలోని పెసరవాయి, కొర్రపోలూరు గ్రామాల్లోని రామలింగేశ్వర, చెన్నకేశవ, ఆంజనేయస్వామి ఆలయాలకు సంబంధించి భూములకు శుక్రవారంనాడు పర్యవేక్షణ అధికారి వి.జనార్దన్, ఆలయ ఈఓ మోహన్ ఆధ్వర్యంలో కౌలు వేలం నిర్వహించారు. గత సంవత్సరంతో పోలిస్తే కొరపోలూరు ఆలయ భూములకు రూ.7,52,000 వచ్చిందని, గతంతో పోలిస్తే ఈ యేడాది రూ.1,97,500 ఆదాయం అధికంగా వచ్చిందని, పెసరవాయి ఆలయ భూములకు కౌలు వేలం రూ.7,61,000 వచ్చిందని, గతంతో పోలిస్తే ఈ యేడాది రూ.2,52,000 ఆదాయం అధికంగా వచ్చిందని ఈఓ మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసుబ్బారెడ్డి, సర్పంచ్ మాలిక్‌బాషా, సిబ్బంది రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వేసవి కబడ్డీ శిక్షణ శిబిరం

ఆదోనిలీగల్, మే26, ప్రభాతవార్త ; డీఎస్ఏ వారి ఆదేశాల మేరకు ఫిలిప్స్ కబడ్డీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత వేసవి కబడ్డీ శిక్షణ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ సాప్ సభ్యులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి బల్లేకల్

గ్రామంలో వ్యాయామ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న శివకుమార్ (ఆదోని డివిజన్ సాప్ ట్రెజరర్), ఏపీ సాప్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మహేంద్ర, ఫిలిప్స్ కబడ్డీ అసోసియేషనన ప్రెసిడెంట్ ఎస్.అమర్‌ప్రకాష్‌రావు, గోవిందరాజులు, రామాంజనేయులు, గోవిందు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య అఫీషియల్, ప్రొఫెసనల్ అసోసియేషనన్ ఆధ్వర్యంలో 3న ఉచిత కంటి పరీక్షలు

ఆదోనిలీగల్, మే26, ప్రభాతవార్త ; ఆదోని పట్టణంలో ఆర్యవైశ్య అఫీషియల్ మరియు ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ 3వ తేదీన చేపట్టే ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధ్యక్షులు శ్రీనివాసగుప్త, ప్రతాప్, ఈరన్నశెట్టి, ఉపాధ్యక్షులు మిరియాల శ్రీధర్, కార్యదర్శి నాగేష్ కాకుబాల్ (ఎన్ఆర్ఐ) కోరారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ జూన్ 3వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆదోని పట్టణంలోని పూలబజార్ వాసవీ కళ్యాణ మండపంలో ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఈ వైద్యశిబిరాన్ని ఆదోని పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లలు, వృద్ధులు, పెద్దలకు అందరికీ ఉచితంగా పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. అవసరమైన వారికి శుక్ల ఆపరేషన్ కళ్లకు అత్యాధునిక లెన్స్ కూడా ఉచితంగా అమర్చి కంటి బాధితులకు ఉచిత వసతి భోజనం, ఆదోని నుంచి కర్నూలు, కర్నూలు నుంచి ఆదోనికి వచ్చే వరకు రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. ఆపరేషన్ చేయించుకున్న వారు తమవెంట ఒరిజినల్ ఆధార్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, తెల్ల రేషన్‌కార్డు, పాస్‌పోర్టు సైజ్ కలర్ ఫోటోలు వారి యొక్క సెల్‌ఫోన్ నంబర్ వెంట తెచ్చుకోవాలన్నారు. ఉచితంగా కంటి పరీక్షలు చేసి, ఉచితంగానే మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సంగీత, ప్రతాప్, హిమబిందు, వంగదారి గీత, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు లబ్ధిదారుల చెంతకు చేరవేయడంలో వలంటీర్ల పాత్ర అభినందనీయం

- ఎంపిపి బుగ్గన,నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్

బేతంచెర్ల,మే26,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడాలేని విధంగా అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారుల చెంతకు చేర్చడంలో వలంటీర్లు చేస్తున్న సేవలు అభినందనీయమని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డిలు

అన్నారు.శుక్రవారం స్థానిక షాదిఖానా నందు వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు.నగర పంచాయతీ పరిధిలోని 196వలంటీర్లల్లో గౌరిపేటకు చెందిన సయ్యద్ ఫారుక్ అనే వలంటరికి వజ్ర సేవా పథకాన్ని అందజేయడం జరిగింది.అలాగే మరో ఐదు మందికి సేవారత్నాను మంజువాణి,పుష్పలత,విజయలక్ష్మి,సురేఖ,లక్ష్మిదేవిలకు అందించడం జరిగింది.మిగిలిన 165మంది వలంటీర్లకు సేవామిత్ర ప్రశంసాపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర పంచాయతీ అభివృద్ధి కోసం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అనేక రకాలుగా నిధులు తీసుకురావడం జరుగుతుందన్నారు.దీనిని అసలైన లబ్ధిదారుల చెంతకు చేర్చడంలో వలంటరీలు చేస్తున్న సేవలు అభినందనీయమని ప్రతిఒక్క వలంటరీ కూడా వజ్ర సేవా పథకాన్ని అందుకునేందుకు పని చేయాలని పిలుపునిచ్చారు.ముందుగా వజ్రతోపాటు సేవారత్నాలకు ఎంపికైన ఆరుగురిని దుశ్శాలువలు,పూలమాలలతో సత్కరించి ప్రశంసాపత్రాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ రమేష్‌బాబు,వైకాపా నాయకులు బాబురెడ్డి,ముర్తుజావలి,ఖాజా హుస్సేన్,కౌన్సిలర్లు గూని నాగరాజు,మెప్మా అధికారి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మద్యం విక్రయిస్తున్న మహిళ అరెస్ట్

ఆదోనిటౌన్, మే26, ప్రభాతవార్త ; ఆదోని పట్టణంలోని బావాజీపేటలో శుక్రవారం దాడులు చేయగా బోయ గుంటమ్మ అనే మహిళ వద్ద నుంచి 144 ఓసీ డీలక్స్ విస్కీ కర్ణాటక మద్యం ప్యాకెట్లు గుర్తించినట్లు సెబ్ సీఐ హరికృష్ణ తెలిపారు. సదరు మహిళను అరెస్టు చేసి ప్రాపర్టీని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని కలిగి

ఉన్నా, తరలించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐలు శివప్రసాద్, మధుసూదన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదకర స్థాయిలో విద్యుత్ తీగలు

- ఆందోళన చెందుతున్న ప్రజలు

ఆదోనిటౌన్, మే26, ప్రభాతవార్త ; మండలంలోని మండిగిరి పంచాయతీ పరిధిలోని శాంతి ఎస్టేట్‌లో ప్రమాదకరస్థాయిలో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయి. మనుషులు చేతులు పై కెత్తితే అందేలా మెయిన్ లైన్ కరెంట్ తీగలు ప్రధాన రహదారుల మధ్యలో వేలాడుతూ ఉన్నాయి. లారీలు, స్కూల్ బస్సులు, రేషన్ సరుకుల పంపిణీ ఆటో ఈ రహదారిలో వెళ్లేందుకు జంకుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు.

ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రమాదం జరగకముందే విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి విద్యుత్ తీగలను ఎత్తులో ఉండేలా సరి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

##

నేడు కళారాధన వేసవి శిక్షణ శిబిరం ముగింపు ఉత్సవాలు

నంద్యాల టౌన్‌, మే 26, ప్రభాతవార్తః గత నెలరోజులుగా కళారాధన సాంస్కృతిక సంస్థ, నంద్యాల లయన్స్‌క్లబ్‌, నంద్యాల ఐఎంఏ అధ్వర్యంలో నిర్వహిస్తున్న కళారాధన వేసవి శిక్షణాశిబిరం ముగింపు ఉత్సవాన్ని శనివారం నిర్వహిస్తున్నట్లు కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డా.మధుసూదన్‌రావు, డా.రవికృష్ణ కా ర్యంపు కో-ఆర్డినేటర్‌ రంగనాథ్‌లు తెలిపారు. శనివారం సాయంత్రం మున్సిపల్‌ టౌన్‌హాల్‌లో ఈఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఈఉత్సవాల్లో బాల బాలికలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈశిబిరంలో 400 మంది బాలబాలికలకు 25 మంది కోచ్‌లతో శిక్షణ ఇప్పించినట్లు వారు తెలిపారు. ఈఉత్సవాల్లో కళాభిమానులందరు పాల్గొని జయప్రదం చేయాలని అధ్వక్ష కార్యదర్శులు కోరారు. బాలరత్న, యువ రత్న ప్రతిభా పురస్కారాలు అందజేతఃకళారాధన సాంస్కృతిక సంస్థ ప్రతియేట రిటైర్డు జిల్లా డిఇఒ, విద్యావేత్త గుర్రాల రామకృష్ణయ్య పేరుతో అ ందజేసే బాలరత్న, యువరత్న ప్రతిభా పురస్కారాలను శనివారం అందజేయనున ్నట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీ గురురాజ ఇంగ్లీష మీడియం పాఠశాల విద్యార్థిని పి సరయుకు బహుముఖ ప్రజ్ఞకు గాను బాలరత్న ప్రతిభా పురస్కారం అందజేస్తున్నామని తెలిపారు. అలాగే గుడ్‌షెపర్డ్‌ ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థిని జి జాజి ఓలివియ రత్న పదవ తరగతి పరీక్షల్లో 595 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడవ స్థానంలో నిలిచిందని, నంద్యాల జిల్లాస్థాయిలో ప్రథమస్థానం సాధించిందని అంతేకాక గత కొన్ని సంవత ్సరాలుగా కళారాధన నిర్వహించే వక్తృత్వం, వ్యాసరచన, క్విజ్‌, చిత్రలేఖనం విభాగాల్లో అనేక బహుమతులు సాధించిందని అందుకు గాను విశిష్ట ప్రతిభను గుర్తించి యువరత్న ప్రతిభ పురస్కారం అందజేస్తున్నట్లు డా.మధుసూధన్‌రావు, డా.రవికృష్ణలు ప్రకటించారు.

ఐదు రోజులపాటు వీరాటపర్వ పారాయణ

శ్రీశైలంప్రాజెక్టు,మే26,ప్రభాతవార్త : శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో ఐదు రోజులపాటు వీరాటపర్వ పారాయణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని శ్రీశైలందేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్‌.లవన్న తెలిపారు.కాగా వేసవి తాపం తగ్గి,సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే సంకల ్పంతో దేవస్థానం మహాభారతంలోని విరాటపర్వం పారాయణం ఉదయం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆశీర్వాచన మండపంలో ప్రారంబించడం జరిగిందని వివరించారు.ప్రముఖ సంస్కృత పండింతులు శ్రీ శ్రిష్టి లక్ష్మీధరశర్మ,శ్రీశ్రిష్ట లక్ష్మీ సీతారామాంజనేయశర్మ తెనాలి వారిచే ఈ పారాయణ చేయించడం జరుగుతుందని పేర్కున్నారు.ఈ కార్యక్రమంలో ముందుగా అర్చక స్వాములు సంకల్పాన్ని పఠించారు.తర్వాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజ జరిపించబడింది.తరువాత జరిగిన ఋత్విగ్వరణంలో ఉభయదేవాలయాల ప్రధానార్చకులకు,పారాయణ చేయు పండింతులకు కార్యనిర్వహణాదికారి చేతుల మీదుగా నూతన వస్త్రాలు ఇవ్వబడ్డాయి.ఈ కార్యక్రమంలో శ్రీస్వామివారి ప్రధానార్చకులు హెచ్‌.వీరయ్యస్వామి,శ్రీఅమ్మవారి ప్రధానార్చకులు మార్కండేయ శాస్త్రి,అధ్యాపకులు యం.పూర్ణానందం,వేదపండింతులు గంటి రాధాకృష్ణశర్మ అవధాని,ఆలయ సహాయ కార్యనిర్వహణాదికారి యం.హరిదాస్‌,అమ్మవారి ఆలయ పర్యవేక్షకులు సాయికుమారి తదితరలు పాల్గోన్నారు.

గ్రంథాలయలు విజ్ఞానానికి నిలయాలు - గ్రంథాలయఅధికారి మద్దమ్మ

వగిడ్యాల, మే 26,ప్రభాతవార్త : గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. శుక్రవారం స్థానిక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిభిరం నిర్వహించారు.ఈ సందర్భగా గ్రంథాలయ అధికారి మద్దమ్మ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయం వచ్చి పుస్తకాలను చదివి విజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులకు చెస్‌, క్యారమ్స్‌, మొదలగు అటలను విద్యార్థులతో అడించారు. ఈకార్యక్రమంలో మోడల్‌స్కూల్‌ విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీశైలదేవస్థానం వైద్యశాలకు మందులు విరాళం

శ్రీశైలంప్రాజెక్టు,మే26,ప్రభాతవార్త : శ్రీశైలందేవస్థానం ఆద్వార్యంలో నిర్వహిస్తున్న వైద్యశాలకు మందులను విరాళంగా అందజేయడం జరిగిందని హైదరబాద్‌ వాస ్తవ్యులు బాదం శంకర్‌ అను దాత వారి కుటుంబ సభ్యులు బాదం లక్ష్మి,కుమార్తె బాదం అక్షయ,కుమారుడు బాదం సాయి,మరియు బోనేటి చాణిక్యలతో కలసి సుమారు రూ.4లక్షల విలువ గల మందులను ఉచితంగా దేవస్థానం అదికారులకు అందజేయడం జరిగిందని దాత తెలిపారు.కాగా తాము అందించిన మందులు దేవస్థానం సిబ్బందికి,స్థానిక ప్రజలకు,భక్తులకు ఈఒ ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణి జరగడం తమకు ఎంతో సంతోషాన్ని ఇవ్వడం జరుగుతుందని పేర్కున్నారు.అదే విధంగా తాను శ్రీస్వామిఅమ్మవార్లకు భక్తునిగా,సేవకునిగా ఉండడం తమకు ఎంతో తృప్తిని ఇవ్వడం జరుగుతుందని వివరించారు.

'20లీటర్లు నాటుసారా ప్యాకెట్లు స్వాధీనం ..'

కొలిమిగుండ్ల, మే 26, ప్రభాతవార్త : మండలకేంద్రమైన కొలిమిగుండ్ల సమీపంలోని పెట్నికోట రహదారిలో గల అక్కదేవతల గుడి సమీపంలో ఇరువురు నాటుసారా విక్రేతలను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 20లీటర్లు నాటుసారా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు కొలిమిగుండ్ల ఎస్‌ రమేష్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. మండలంలోని బెలుం శింగవరం గ్రామానికి చెందిన చాకలి రమణ, అవుకు మండలం కొండమనాయనపల్లె గ్రామానికి చెందిన బోయ పెద్దిరాజు నాటుసారా తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు దాడిచేసి, ఇరువురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ రమేష్‌రెడ్డి తెలిపారు. వారి వద్ద నుండి సారా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

29న వాహనాల వేలం పాటలు- ఎస్‌ఐ :- ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొలిమిగుండ్ల మండలంలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను 29న మండలకేంద్రమైన కొలిమిగుండ్ల పోలీస్‌ స్టేషన్‌ ఆవరణంలో వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఎస్‌ఐ రమేష్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. నంద్యాల ఆర్డీఒ గారు నిర్ణయించిన ధరల ప్రకారం కొలిమిగుండ్ల తహశీల్దార్‌ ఆదేశాలతో ఈవేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మొత్తం 6మోటార్‌సైకిళ్లు వేలం వేయనున్నామని, ఆసక్తి గల వారు రూ.3000 డిపాజిట్‌ చెల్లించి, వేలం పాటల్లో పాల్గొనవచ్చని తెలిపారు.

గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయుల బదిలీ జిఓను పునఃపరిశీలించాలి

నంద్యాల టౌన్కె, మే 26, ప్రభాత వార్తఃి గిరిజన సంక్షేమశాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించిన జీఒనం.33 ప్రకారం ప్రభుత్వం రెండు సంవత్సరాలకు కాలపరిమితిని విధించడం సబబుకాదని జిఒను పునఃపరిశీలించాలని ఎస్టీయు రాష్ట్ర ఉ ఎా ద్య క్ష్ు లు గోపాలకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. ఈసందర్భంగా పట్టణంలోని ఎస్టీయు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ జిల్లా పరిషత్‌ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పాఠశాల జీఒ ప్రకారం సర్వీసు అమలుచేస్తుందని మరోవైపు గిరిజన సంక్షేమశాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మాత్రం రెండు సంవత్సరాల కాలపరిమితిని విధించడం చుస్తే ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తున్నట్లు తెలుస్తోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జీఒను పునఃపరిశీలించి గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల నుంచి వినతిపత్రం రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వీకరించారు. ఈసమావేశంలో రాష్ట్రసాంకేతిక కమిటీ కన్వీనర్‌ నాగేంద్రకుమార్‌, మద్దూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగుల శ్రీనివాసరెడ్డి, ఎస్టీయు రా ష్ట్ర కౌన్సిలర్‌ గురునాథ్‌, మండల బాధ్యులు రంగస్వామి, సీనియర్‌ నాయకులు నరసింహారావు, వరకుమార్‌, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మండల సర్వసమావేశానికి హజరైన అధికారులపై ఎంపిపి మండ్ల మల్లేశ్వరి అసహనం

వగిడ్యాల, మే 26,ప్రభాతవార్త : మండల సర్వసమావేశానికి మండల స్థాయి అధికారులు కొందరు గైర్హాజరుకావడం పట్ల ఎంపిపి మండ్ల మల్లేశ్వరి అసహనం వ్యక్తం చేశారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్యసమావేశం ఎంపిపి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గత మండల సర్వసభ్యసమావేశంలో మండలస్థాయి అధికారులందరు హాజరైతే స్థానిక ప్రజాప్రతినిధులు సర్వసభ్యసమావేశం దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం వుంటుందనీ, కావున తప్పనిసరిగా అధికారులందరు హాజరుకావలనీ తెలిపినా అధికారులు గైర్హాజరుకావడం పద్ధతి మార్చుకోవాలనీ ఎంపిపి మండ్ల మల్లేశ్వరి అన్నారు. అర్హులందరికి ఇళ్లు మంజూరుచేసేందుకు ఎంతో శ్రమించడం జరిగిందనీ, నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు సకాలంలో బిల్లులు వస్తే లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్లనిర్మాణాలు పూర్తిచేస్తారనీ ఎంపిపి అన్నారు. స్పందించిన హౌసింగ్‌ ఎఇ జ్యోతి మాట్లాడుతూ ఇళ్లనిర్మాణాలకు సంబంధించిన బిల్లులు సకాలంలో చెల్లించడం జరుగుతుందనీ సమాధానం ఇచ్చారు. ప్రాతకోట ముస్లీం కాలనీలో నీటి ఎద్దడితో కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారనీ, వేసవినిదృష్టిలోపుంచుకుని తాగునీటి సమస్యను పరిష్కరించాలనీ మండల కో-ఆప్షన్‌ సభ్యులు అస్లాంభాష కోరారు. స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్‌ ఎఇ శివకుమార్‌ సమస్యను పరిష్కరిస్తామనీ తెలిపారు. ఎపిఒ మద్దిలేటి మాట్లాడుతూ జాతీయ ఉపాధిహామీ పథకం కింద మండలంలో 75ఎకరాల్లో 17రకాలు పండ్లతోటలతోపాటు, రెండు రాకల మల్లె పూలు, రోజా పూలు సాగుచేసుకునేందుకు టార్గెట్‌ ఇచ్చారనీ, పూర్తిచేసేందుకు ప్రజాప్రతినిధులు సహక రించాలన్నారు.పండ్లతోటల సాగును సద్వినియోగం చేసుకోవాలనీ ఎపిఒ మద్దిలేటి కోరారు. గ్రామ వాలంటీర్లు, మండల స్థాయి అధికారులు బడిఈడు పిల్లలను బడిబయట ఉన్నవారిని బడిలో చేర్పించే బాధ్యత అందరిపై ఎంతైనావుందనీ మండల విద్యాశాఖాధికారి సుభాన్‌ అన్నారు. జగనన్న విద్యాకానుకకు సంబంధించి ఈ సారిపకడ్బందీగా అములు చేసేబాధ్యత కమిటీపై వుందన్నారు. మనబడి - నాడు నేడు రెండవ విడత సంబంధించి విద్యార్థులకు వసతులు పాఠశాల ప్రారంభము ముందుగానే జూన్‌ 10నాటికి పూర్తిచేయవలసిన బాధ్యత ఎంతైనావుందనీ మండల విద్యాధికారి సుభాన్‌ అన్నారు. తహశీల్దార్‌ భారతి, మండల అభివృద్ధి అధికారి బివి.రమణ, మండల ఎఇ వెంకటేశ్వర్లు, ట్రాన్స్‌కో ఎఇ క్రాంతి కుమార్‌, హౌసింగ్‌ ఎఇ జ్యోతి, పశువైద్యాధికారి సృతికీర్తి , ఆర్‌బ్యూఎస్‌ జెఇ శివకుమార్‌, ఎఇ జ్యాతికుమార్‌, ఎపిఎం శ్రీనివాసులు, ఎపిఒ మద్ది లేటి, సిడిపిఒ కోటేశ్వరమ్మ, పగిడ్యాల సర్పంచ్‌ పెరుమాల శేషన్న, నెహ్రూనగర్‌ సర్పంచ్‌ కూరాకుల రాజాశ్వరి, ఎంపిటీసిలు గోపాల్‌, చంద్రమోహన్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

క్షేత్ర గ్రామ దేవతకు విశేష పూజలు

శ్రీశైలంప్రాజెక్టు,మే26,ప్రభాతవార్త : లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం,విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది.ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం,విశేష అర్చనలు,పుష్పాలంక రణ,కుంకుమార్చనలు జరిపించబడా ్డయి.కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం,ప్రదాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది.చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి,సర్పంలో చుట్టబడిన ఢమురుకం ఉండగా,ఎడమవైపున పానపాత్ర,త్రిశూలం ఉన్నాయి.కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను,కంఠాభరణాలను కలిగి ఉంటుంది.కాగా కార్యక్రమం నిర్విఘ్ ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజ జరిపించబడింది.ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం,కుంకుమోదకం,గందోదకం,పుష్పోదకం,విశేషఅభిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

'సాదా సీదాగా మండల సర్వసభ్య సమావేశం ..'

కొలిమిగుండ్ల, మే 26, ప్రభాతవార ్త : మండల కేంద్రమైన కొలిమిగుండ్ల ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం సాదా సీదాగా జరిగింది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీచైర్మేన్‌ ఎర్రబోతుల పాపిరెడ్డి సమావేశానికి హాజరు కాకపోవడంతో అధికారులు మమ అనిపించారని పలువురు ప్రజా ప్రతినిధులు పెర్కొంటున్నారు. ఎంపిపి నాగవేణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపిడిఒ సుబ్బురాజు, తహశీల్దార్‌ ధోనీఆల్‌ప్రేడ్‌, మండల స్థాయి అధికారులు పాల్గొని మొక్కుబడిగా ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. పలువురు గ్రామసర్పంచులు, ఎంపిటిసిలు సమస్యలు పరిష్కారం కావడం లేదంటూ అధికారుల దృష్టికి తీసుకవచ్చారు.

సూరత్‌ రహదారి నిర్మాణంలో ప్లాట్లు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలి

కల్లూరు, మే 26, ప్రభాతవార్తఃి సూరత్‌ జాతీయ రహదారి నిర్మాణంలో ప్లాట్లు కోల్పోయిన బాధితులకు నాన్‌ అగ్రికల్చర్‌ కింద నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని బాధితులు కల్లూరు తహశీల్దార్‌ టి వి రమేష్‌బాబుకు విజ్ఞప్తి చేశారు.ప్లాట్ల యజమానులతో తహశీల్దార్‌ రమేష్‌బాబు అధ్వర్యంలో చర్చలు జరిపారు. ఈసందర ్భంగా బాధితులు తహశీల్దార్‌ దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లారు.అనంతరం బాధితులు జనార్థన్‌గౌడ్‌, మాజీ కార్పొరేటర్‌ బి సోమన్న మీడియాతో మాట్లాడుతూ లక్ష్మీపురం గ్రామ పంచాయితీ దుపాడు పరిధిలోని 185,186,186- పి213, సర్వే నంబర్లలోని జగద్గురు-1 జగద్గు-2 సాయి నగర్‌లో మారుతీనగర్‌ కాలనీలకు సంబంధించిన 100 ప్లాట్లు సూరత్‌ జాతీయ రహదారి నిర్మాణం ప్రభుత్వం అక్రమిస్తున ్నట్లు చెప్పారు. అయితే ఇందులో బాధితులకు అగ్రికల్చర్‌ కింద నష్టపరిహారం చెల్లించేలా జాతీయ రహదారి అధికారుల నిర్ణయం బాధకరం అన్నారు. దీంతో భారీస్థాయిలో నష్టపోవాల్సి ఉంటుందన్నారు. 2019 పేద, మధ్య తరగతి ప్రజలు స్వంత ఇంటికల సాకారం కోసం అప్పులు చేసి ఆ ప్లాట్లు కొనుగోలు రిజి స్ట్రేషన్‌ చేసుకున్నట్లు తెలిపారు.కర్నూలు ఆర్డీఒ కార్యాలయం నందు నాన్‌ అగ్రికల్చర్‌ కింద నమోదు చేసేందుకు చలానాలు కూడ చెల్లించడం జరిగిందన్నారు. జిల్లాకలెక్టరు చొరవచూపాలని బాధితులు నష్టపోకుండా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. తహశీల్దార్‌ మాట్లాడుతూ సూరత్‌ జాతీయ రహదారి నిర్మాణంలో పనుల ప్రారంభమయినట్లు చెప్పారు. ఈనేపధ్యంలో తమ ప్లాట్లు కోల్పోతున్న బాధితులతో చర్చలు జరపడం జరిగింది.వీరి సమస్యలు జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషిచేస్తామని పేర్కొన్నారు.కార్య క్రమంలో బాధితులు అంజనేయులు, ఫణింద్ర, ఎం వెంకటేష్‌, లక్ష్మీదేవి,మహమ్మద్‌ రఫీ, సుశీలమ్మ, శ్రీకాంత్‌, ఖాజా తదితరులు పాల్గొనా ్నరు.

రాయలసీమ విశ్వవిద్యాలయంలో బ్యాంకింగ్‌ మరియు పోటీ పరీక్షలపై అవగాహన

కర్నూలు విద్య, మే 26, ప్రభాతవార్తఃి రాయలసీమ విశ్వవిద్యాలయంలో బ్యాంకింగ్‌ మరియు పోటీ పరీక్షలపై రెండు రోజుల అవగాహన సదస్సు శుక్రవారం ప్రారంభమయింది. సదస్సును ప్రారంభించిన యూనివర్శిటి వైస్‌ ఛాన్స్‌లర్‌ ప్రొఫెసర్‌ ఏ ఆనందరావు మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకొని పోటీ పరీక్షలకు సంసిద్దులవ్వాలని ఆకాంక్షించారు. పోటీ పరీక్షలకు సంబంధించిన విషయాలను కూడ విద్యార్థులు అభ్యసించాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు. సదస్సులో ముఖ్యవక్తగా హాజరయిన నంద్యాల గురురాఘవేంద్ర బ్యాంకింగ్‌ కోచింగ్‌ సెంటర్‌ వ్యవస్థాపకులు డా. పి దస్తగిరి రెడ్డి పోటీ పరీక్షలకు సంబంధించిన మెలకువలను వివరించారు. ఈవిద్యాసంవత ్సరంలో రాబోయే నోటిఫికేషన్ల వివరాలను తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వర్శిటి సైన్స్‌ కళాశాల ప్రిన్సిపాల్‌ ఆచార్య భరత్‌కుమార్‌ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అవసరమన్నారు. సమయ భావన యొక్క ప్రాముఖ్యాన్ని సదస్సులో వివరించారు. కార్యక్రమంలో వర్శిటి సైన్స్‌ కళాశాల, అర్ట్స్‌ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఆచార్యులు, సహచార్యులు తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలులో వాలంటీర్ల పాత్ర కీలకం

నందవరం, మే 26, ప్రభాతవార్తఃి సంక్షేమ పథకాలు పారదర్శకంగా లబ్దిదారులకు అందించి పథకాల అమలులో వాలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని గ్రామ వైసీపీ సీనియర్‌ నాయకుడు కే వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చామల గూడురు, పులిచింత గ్రామాల్లో గ్రామపంచాయితీ సెక్రెటరీ శ్రీదర్‌గౌడ్‌, నౌసన్నల అధ్వర్యంలో వాలంటీర్లకు, సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాల ప్రధానోత ్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవానికి కష్టం వస్తే వారి కుటుంబ సభ్యులకన్నా ముందే వాలంటీర్లు ఫోన్‌ చేస్తున్నారని పేద కుటుంబాలను సొంత మనుషుల్లా భావిస్తు అలుపెరగని సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. వాలంటీర్లు అంత గొప్ప సేవలు అందిస్తున్నారు కనుకనే ప్రజాప్రతినిధులమైన మేము ప్రజల్లో ధైర్యంగా తిరుగ గలుగుతున్నామన్నారు. అవినీతికి తావులేకుండా సచ్చీలత, ఇంటింటి సర్వే, పెన్షన్ల పంపిణి, హాజరు యూప్‌ వినియోగం, నవరత్నాల అమలులో భాగస్వామ్యం,రేషన్‌ డోర్‌ డెలివరీ, పెన్షన్‌ కార్డు, రైస్‌ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేయించడం తదితర అంశాల్లో వాలంటీర్ల పనితీరే ప్రామాణికంగా అవార్డులకు ఎంపిక చేశారన్నారు. సచివాలయ అధికారులు గ్రామ వైసీపీ నాయకులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం గ్రామాన్ని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతాం

- ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట - సర్పంచ్‌ కందుల మల్లిశ్వరీ ప్రసాద్‌రెడ్డి

శిరివెళ్ల, మే 26, ప్రభాతవార్తఃి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో దోమల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెంకటాపురం సర్పంచ్‌ కందుల మల్లిశ్వరీ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. వాడ వాడల్లో ఉన్నటువంటి డ్రైనేజీ కాల్వలను శు భ్రం చేసి బ్లీచింగ్‌ పౌడర్‌ చల్లి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పేరుకుపోయిన కాలుష్యాన్ని తొలగిస్తు పరిసరరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తు ప్రజారోగ్యమే ధ్యేయంగా అహర్నిశలు పారిశుద్ధ్యపనులు చేపడుతూనే ఉన్నామని సర్పంచ్‌ కందుల మల్లిశ్వరీ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. సీజనల్‌ వ్యాధులు ప్రభలకుండా పరసరాల పరిశుభ్రతకు ప్రతికుటుంబం అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఆరోగ్యమెలకువలతో అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్‌ రమణారెడ్డి, మాజీ ఉప సర్పంచ్‌ తిరుపతిరెడ్డిలు పాల్గొన్నారు.

వాలంటరీల సేవలు మరువలేనివి :- సర్పంచ్‌ అరుణ్‌కుమార్‌

దేవనకొండ,మే 26,ప్రభాతవార్త : వాలంటరీల సేవలు మరువలేనివని తెర్నేకల్‌ గ్రామ సర్పంచ్‌ ఎం అరుణ్‌ కుమార్‌ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తెర్నేకల్‌ గ్రామంలో పంచాయతీ పరిధిలో వాలంటరీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల అభివృద్ధి అధికారి గౌరీదేవి,మండల అధ్యక్షులు దాసరి లక్ష్మీదేవి భర్త లుముంబ,ఉప సర్పంచ్‌ సులోచనమ్మ భర్త బెల్‌ ఈరన్నలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల ఇంటి ముంగటికి చేరవేయాలనే ఆశయంతో వాలంటరీ వ్యవస్థను తీసుకొచ్చిందన్నారు. అలాగే సచివాలయ,వాలంటరీ వ్యవస్థ గ్రామానికి రెండు కళ్లు లాంటివన్నారు. గాంధీజీ కన్న కలలు నిజం అయ్యాయని వాలంటరీలు ఇంకా బాగా పనిచేసి గ్రామప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ఇంకా రాబోయే రోజుల్లో సేవ వజ్ర,సేవారత్నలు సాధించాలని కొనియాడారు. అంతేకాక మా గ్రామానికి సేవరత్న సాధించిన జి కరిష్మాను శాలువాతో సన్మానించి సిల్వర్‌ మెడల్‌,ప్రశంసపత్రం అందచేశారు. అలాగే మిగతా వాలంటరీలను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నామాల శ్రీను,వార్డుమెంబర్స్‌ కట్టమీద వెంకటేష్‌,దొడ్డెప్ప,సువర్ణ భర్త బడేసాబ్‌,మహాలక్షి భర్త చిన్న రాముడు,పంచాయతీ కార్యదర్శులు తలారి రాముడు,సునీత,సచివాలయ సిబ్బంది,వైసిపి కార్యకర్తలు నాగన్న,కుమ్మరి మోహన్‌,చాకలి తిమ్మప్పలు పాల్గొన్నారు.

దళితులకు న్యాయం చేయాలి

హోళగుంద,మే 26,ప్రభాతవార్త : గత 20సం।ల క్రితం ప్రభుత్వ అసైన్‌మెంట్‌ కమిటీ ద్వారా దళితులకు కేటాయించిన వ్యవసాయ భూమిని రెవెన్యూ అధికారులు అక్రమాలకు పాల్పడి ఇతరులకు కేటాయించడంపై ఉన్నతాధికారులతో విచారణ జరిపి న్యాయం చేయాలని దళితులు డిమాండ్‌ చేశారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్‌ కార్యాలయం ముందు దళిత సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసైన్‌మెంట్‌ కమిటీ చట్టప్రకారం 1997లో లింగసహళ్లి గ్రామానికి సంబంధించి సర్వేనంబర్‌ 26-ఎ,27ఎ,281,293-ఎ,296,346-ఎ,346-బి,347-ఎ2,347-బి2లకు సంబంధించిన ప్రభుత్వ భూమిని భూమిలేని నిరుపేద కుటుంబాలకు వ్యవసాయం చేసుకుని బ్రతుకుటకు ప్రభుత్వం 20మంది లబ్దిదారులకు భూమిని మంజూరు చేయడం జరిగిందన్నారు. నాటి నుండి నేటి వరకు 20మంది లబ్దిదారులు వారికి కేటాయించిన భూములను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని ఈక్రమంలో రెవెన్యూ అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడి మా భూములకు సంబంధం లేని వ్యక్తులు ఆరుగురు పేర్లపై మాకు ప్రభుత్వం కేటాయించిన భూములని వారికి కూడా ప్రభుత్వం భూమిని కేటాయించిందని ఒరిజినల్‌ రికార్డులు తారుమారు చేసి వారిపేరు మీద అడంగల్‌ ఎక్కించి పొలంలోకి వెళ్లామని 2021లో సాగు చేసుకోమని చెప్పారన్నారు. ఈ విషయాన్ని సంబంధిత స్థానిక తహశీల్దార్‌,అధికారులకు దళితులమంతా కలిసి అడిగినందుకు మాకు సమాధానం చెప్పకుండ దాటవేసే ధోరణి ప్రదర్శిస్తూ మమ్మల్ని అవమానపరిచారన్నారు. ఈ 6మందిని పొలాల్లోకి పంపించి ఇరువురికి గొడవ సృష్టించారన్నారు. ఈ గొడవలకు నాంది పలికిన రెవెన్యూ అధికారులు ఆర్‌ఐసర్వేయర్‌,విఆర్‌ఓలు మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేసి నిజమైన లబ్దిదారులైన దళితులకు అన్యాయం చేస్తున్

మైనర్ డ్రైవింగ్ లపై స్పెషల్ డ్రైవ్ చేపట్టిన కర్నూలు ట్రాఫిక్ పోలీసులు...

కర్నూలు క్రైమ్,మే, 26,ప్రభాతవార్త ఽ– కర్నూ ్నలు పట్టణ పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు కర్నూలు ట్రాఫిక్ డిఎస్పీ నాగభూషణం గారి ఆధ్వర్యంలో కర్నూలు ట్రాఫిక్ పోలీసులు కర్నూలు నగరంలోని ముఖ్యమైన ప్రదేశాలలో మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి మోటారు వాహనాల చట్టం ఉల్లంఘనల పై శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా కర్నూలు కర్నూలు నగరంలోని రాజ్ విహార్ సి క్యాంప్ ఓల్డ్ ఈద్గా చెన్నమ్మ సర్కిల్‌లో మోటర్ వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న 32 మంది మైనర్ల పై ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల కేసులు నమోదు చేసి రూ.65120 జరిమాన విధించడం జరిగింది.మైనర్ డ్రైవింగ్ చేసిన వాహనదారులకు కర్నూలు నగరంలోని కోత్తపేట దగ్గర ఉన్న కర్నూలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన దగ్గర ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని త్రిబుల్ రైడింగ్ వెళ్లకూడదు సెల్ఫోన్ డ్రైవింగ్ చేయకూడదు రాంగ్ రూట్ వెళ్ళకూడదని త్రిబుల్ రైడింగ్ పోకూడదు హెల్మెట్ ధరించవలెనని రోడ్డు ప్రమాదములు వలన నష్టముల గురించి కర్నూలు ట్రాఫిక్ డీఎస్పీ వివరించారు.ప్రత్యేకగా మైనర్ డ్రైవింగ్ చేసిన వాహన చోదకుల తల్లిదండ్రులను పిలిపించి వారికి పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని చెప్పడం జరిగిందన్నారు.అంతే కాకుండా మైనర్లచే ఇంకేప్పుడు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించము అని ప్రతిజ్ఞ చేయించారు.

నిజాలను నిర్భయంగా వ్రాసే దోమ్మున్న పత్రిక

కోవెలకుంట్ల,మే 26,ప్రభాతవార్త : సమాజములో జరుగుతున్న మంచిని చెడునుసమానముగా క్రోడీకరించ వ్రాసే దోమ్మున్న పత్రిక వార్తని మేజరు గ్రామ ఉపసర్పంచు పారిశ్రామిక వేత్త అయిని జిసిఆర్ సూర్యనారాయణరెడ్డి పంచాయితీ కార్యనిర్వహణాదికారి బాలాంజనేయులు ఎపి యన్‌జిఒ సంఘ ం రాష్ట్ర ఉపాధ్యాక్షులు గువ్వల రామకృష్ణారెడ్డిలు అన్నారు. వార్త పత్రిక 27 వారికశకోత్స వ సందర్భముగ విడుదల చేసిని వార్శికోత్సవ పుస్తకాన్ని కోవెలకుంట్ల పట్టణంలో ఉపసర్పంచు జిసిఆర్ సూర్యనారాయణరెడ్డి, ఈఒ బాలాంజనేయులు ఎపి యన్‌జిఒ సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గువ్వల రామకృష్ణారెడ్డిలు శుక్రవారము లాంచన్గగ ప్రారంబించారు ఈసందర్భముగా వారు మాట్లాడుతు 1995లో అరంభమై 1996లో ముద్రించిచ పడ్డ వార్త పతిక అనతి కాలంఒ పాఠకులు ప్రసంశలు అందుకుని పార్టిలకు అతీతంగా నిజాలను నిర్భయంగా వ్రాస్తే ఏకైన పత్రికగా సజాములో పేరొందిందని వారున్నారు.ఇలాంటి ప త్రికలు సమాజానిక ఎంతో అవసరమని చెప్పారు. ప్రస్తుతము సమాజములో ఏఎందకు అగొడుకు పట్టే ప త్రాకల స్థానము వార్త ఉందదంటే అది అందులో పని చేస్తు విలేకర్ల దతమ్ముతోనే నడుస్తున్నదని చెప్పారు.

వలంటరీ వ్యవస్థ దేశానికే ఆదర్శం

గడివేముల, మే26, ప్రభాతవార్త ; ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ఆరధిగా ఉండి వలంటీర్లు అందిస్తున్న సేవలు అమోఘమని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని గని, మంచాలకట్ట, ఉండుట్ల గ్రామాలకు చెందిన వలంటీర్లకు గని జెడ్పీహెచ్ స్కూల్‌లో శుక్రవారంనాడు నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన వలంటరీ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. వలంటీర్లు మరింత బాగా పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. గని, మంచాలకట్ట, ఒండుట్ల గ్రామాలకు చెందిన 45 మంది వలంటీర్లకు సేవామిత్ర పురస్కారం అందజేశారు. గడివేముల మండలవ్యాప్తంగా 228 మంది వలంటీర్లకుగానూ 196 మంది పురస్కారాలకు ఎంపికయ్యారన్నారు. అందులో 189 మంది వలంటీర్లకు సేవామిత్ర రాగా 5 మంది వలంటీర్లకు సేవారత్న, ఇద్దరు వలంటీర్లకు సేవా వజ్ర అవార్డులు వచ్చినట్లు ఎంపీడీఓ శివనాగమల్లేశ్వరప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, ఎంపీడీఓ శివనాగమల్లేశ్వరప్ప, తహసీల్దార్ శ్రీనివాసులు, ఈఓపీఆర్‌డీ కాలిక్‌బాషా, గని సర్పంచ్ కత్తి తులసమ్మ, వైస్ సరఎ ంచ్ ఆనంద్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రఘు, మాధవరెడ్డి, మండల ఉపాధ్యక్షులు కాలు నాయక్, మేఘనాథ్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ పుల్లయ్య, సిద్ధం రాఘవయ్య, ఉండుట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ ప్రవేశాలకు 29 నుంచి సర్టిఫికెట్ల పరిశీలన

నంద్యాల విద్య, మే 26, ప్రభాతవార్తఃఽ పాలిటెక్నిక్‌లో వివిధ డిప్లొమో కోర్సుల్లో ప్రవేశాల కొరకు ర్యాంకుల వారిగా ఈనెల 29 నుంచి జూన్ 5వ తేది వరకు సర్టిఫికెట్ల పరిశీలన జరుపుతున్నట్లు నంద్యాల జిల్లా కో-ఆర్డినేటర్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌ప్రసాద్ తెలిపారు. ఈనెల 29న 1 నుండి 12 వేల లోపు ర్యాంకు సాధించిన వారికి, 30వ తేదిన 12001 నుండి 28,000 వరకు, 31వ తేది 28,001 నుండి 43,000 వరకు, జూన్ 1న 43,001 నుండి 58,000 వరకు, జూన్ 2వ తేది 58,001 నుండి 74,000 వరకు, జూన్ 3వ తేది 74,001 నుండి 91,000 వరకు 4వ తేదిన 91,001 నుండి 1,08,000 వరకు 5వతేదిన 1,08,001 పైబడిన ర్యాంకులు సాధించిన విద్యార్థుల సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని కో-ఆర్డినేటర్ తెలిపారు. సర్టిఫికెట్ల పరిశీలన నంద్యాల ఈఎస్‌సి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుతుందని కళాశాలలో చేరే విద్యార్థులకు చక్కటి హాస్టల్ వసతి సౌకర్యం ఉందని ప్రిన్సిపాల్ తెలిపారు. సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం జూన్ 1 నుంచి 6వ తేది అప్పన్న నమోదు 7వ తేది అప్పన్న మారు ్ల, జూన్ 9న సీట్ల కేటాయింపు ఉంటు ందని ఇతర వివరాల కొరకు 9912377723, 9959931461, 9603970847 నంబర్లలో సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు.

వ్యవస్థలు ధ్వంసం

ప్రధాని మోడీ, సిఎం జగన్‌లు వ్యవస్థల విధ్వంసకారులు

స్వాతంత్ర్య చరిత్రలో ఎప్పుడూ లేని వ్యవస్థల నాశనం

అభివృద్ధి చెందింది డోన్, పీలేరు, పులివెందుల మాత్రమే

మంత్రి బుగ్గన లేకుంటే ఒక్కరోజుకూడా ప్రభుత్వం నడవదు

బిజెపి అన్ని వ్యవస్థలను నశనం చేస్తోందంటూ విమర్శలు

సమరభేరి సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామక్రిష్ణ

డోన్, మే 26, ప్రభాతవార్త : దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఎప్పుడూ లేనివదంగా అన్ని వ్యవస్థలు ధ్వంసం అయ్యాయని ఇందుకు దేశంలో ప్రధానమంత్రి మోధీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలు కారకులని రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కె రామక్రిష్ణ ఆరోపించారు. దేశంలో స్వాతంత్ర్యం సిద్ధించిన నాటినుంచి ఏనాడూకూడా ఇంతపెద్దఎత్తున ఒక్కటికాదు ప్రతి వ్యవస్థకూడా నాశనం అయిపోయిందని ఇంతటి దారుణానికి బిజెపి ఒడిగడుతుందని ఏ ఒక్కరూ ఊహించివుండరన్నారు. అదేవిదంగా తామేమీ తక్కువ కాదన్నట్లు రాష్ట్రంలో సైతం ముఖ్యమంత్రి జగన్ తాను చెప్పిందే వేదంగా వ్యవస్థలను మలచుకుంటున్నారని ఇది ఎంతమాత్రం సహేతుకం కాదని దుయ్యబట్టారు. సిబిఐ, ఐటి తదితర కేంద్ర సంస్థలన్నింటిని బిజెపి నాశనం చేసిందని ఎవ్వరికీ వాటిపై నమ్మకం పోయిందని చెప్పారు. రాష్ట్రంలో సైతం అదేస్థాయిలో పోలీసులపై నమ్మకం పోయి ందని ఆయన ఆరోపించారు. డోన్ నియోజకవర్గంలో ప్రజలు, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ గత వారంరోజులుగా వివిద పల్లెల్లో ప్రచార జీపుజాతాను నిర్వహించి చివరిగా నియోజకవర్గ కేంద్రమైన డోన్‌లో ముగింపు సందర్భంగా సమరభేరి సభను నిర్వహించారు. సిపిఐ డోన్ మండల కార్యదర్శి పులిశేఖర్ అద్యక్షతన జరిగిన సమరభేరి సభకు ముఖ్యఅథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామక్రిష్ణ హాజరుకాగా ప్రత్యేక ఆహ్వానితులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు రామచంద్రయ్య, సిపిఐ రాష్ట్ర నాయకులు ముప్పాల నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర నాయకులు కె రామాంజనేయులు, ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి నక్కి లెనిన్ బాబు, జిల్లా నాయకులు నభిరసూల్, మున్సిపల్ కౌన్సిలర్ పి సుంకయ్యలు హాజరై మాట్లాడారు. మొదట పట్టణంలోని కొత్తబస్టాండ్‌నుంచి స్టేట్‌బ్యాంక్, గాంధీ సర్కిల్ మీదుగా మళ్లి టీస్టాల్ సర్కిల్ వరకు సమరభేరి ర్యాలీ జరిగింది. ఎర్రజెండాలను చేతబట్టి పార్టీ నాయకులు, ప్రజాసంఘాలు, పార్టీ కార్యకర్తలు ర్యాలీలో కదంతొక్కారు. అనంతరం జరిగిన సభలో రామక్రిష్ణ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చెప్పిన హామీలన్నింటిన బిజెపి విస్మరించి కేవలం ప్రతిపక్షాలను ప్రభుత్వ వ్యవస్థలను ఉపయోగించుకుని నిర్వీర్యం చేయడమే పనిగా పెట్టుకుందన్నారు. ప్రస్తుతం సిబిఐ అంటే బిజెపి పార్టీ అనుబందవిభాగం అన్న రీతిలో వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్రంలో పోలీసులు సైతం సిఎం చేతిలో కీలుబొమ్మలుగా వ్యవస్థ మారిందన్నారు. కర్నూలులోని ఎంపి అవినాష్‌రెడ్డి ద్రామాతోనే రుజువు అయ్యిందని చెప్పారు. రాష్ట్రపతిని సైతం మోదీ లెక్కచేయడం లేదని పార్టిమెంట్ భవన్ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని పిలువకుండా చేయడం తప్పని సిపిఐతోపాటు 21 రాజకీయ పార్టీలు ఏకమై నిరశించినప్పటికి తన పంథాను మార్చుకోవడం లేదని చెప్పారు. దేశం అంటే బిజెపి అన్న ధోరణిలో వారిని ఎదిరించే వారిని జైల్లలో వేయిస్తున్నారని ఆరోపించారు. డిల్లీ ముఖ్యమంత్రిని 9గంటలపాటు విచారణ చేసారని, ఉపముఖ్యమంత్రిని జైల్లో పెట్టారని ఇది ఎంత ఘోరమని ఆరోపించారు. ఇక రాష్ట్రంలో అభివృద్ది ఎక్కడా లేదని జగన్ రెడీ రాజ్యాన్ని చేసారని చెప్తూ కేవలం ఆర్థికమంత్రి బుగ్గన రాజారెడ్డి, మంత్రి పెద్దిరెట్టి రామచంద్రారెడ్డి, ముక్యమంత్రి జగన్ నియోజకవర్గం పులివెందుల మినహా ఎక్కడా అభివృద్ది రాష్ట్రంలో జరగలేదన్నారు. చెరువులను నింపాలని ఎన్నిరోజులు నిలదీయాలని, ఎవరిని ప్రశ్నించాలని ఆయన కోరారు. తాము అధికారంలో ఉన్నా, లేకున్నా తమ జెండా ఎర్రజెండా ప్రజలపక్షాన పోరాడుతుందని చెప్పారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కె రాదాక్రిష్ణ, శివ, విద్యార్థి సంఘం నాయకులు ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

కాయ్ రాజా కాయ్..!

పెద్దకడుబూరు,మే 26,ప్రభాతవార్త : పెద్దకడుబూరు మండలంలో ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్ జరుగుతుందని మండల ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలో 23,24వ తేదీల్లో ఐపిఎల్ క్వాలిఫైడ్ మ్యాచ్‌లు జరిగాయి. 23న చెన్నై వర్సెస్ గుజరాత్ జట్లు పోటీ పడితే అందులో చెన్నై విజయం సాధించిన విషయం మనందరికి తెలుసు. అయితే ఈ మ్యాచ్ జరిగే రోజు రాత్రి 7.30గంటల నుంచి రాత్రి 11గంటల మద్య చెన్నై,గుజరాత్ జట్ల మీద రూ.లక్షలు క్రికెట్ బెట్టింగ్ జరిగింది. అయితే ఈ విషయం తెలిసి కూడా పోలీసులు నిమ్మకు నీరెత్తనట్లుగా ఉన్నారని సమాచారం. అలాగే 24న బుధవారం ముంబై వర్సెస్ లక్నో జట్ల మద్య మ్యాచ్ జరిగింది. అయితే ఈ మ్యాచ్‌లో ముంబై ఫ్యాన్స్ అయిన చాలామంది లక్షల్లో బెట్టింగ్‌కు పాల్పడినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. అదేవిధంగా శుక్రవారం రోజు ముంబై వర్సెస్ గుజరాత్‌ల మద్య సెమీఫైనల్ మ్యాచ్ జరుగనుంది. ఈ మ్యాచ్‌కు కూడా బెట్టింగ్ జోరుగా కొనసాగిందని సమాచారం. క్రికెట్ బెట్టింగ్ ఎక్కడ జరుగుతుందని కొంతమంది యువకులను అడిగితే కిరాణ షాపులు,మెడికల్ షాపులు,స్కూల్ గ్రౌండ్,టీస్టాల్ దగ్గర బెట్టింగ్ జరుగుతుందని రాత్రి 7గంటలకు ఈ బెట్టింగ్ మొదలవుతుందన్నారు. టాస్ ఎవరు గెలుస్తారు అనే దానిపై 7గంటల నుంచి 7.30గంటల వరకు ఈ బెట్టింగ్ ఉంటుందని అయితే టాస్ ఎవరు గెలుస్తారో ఎవరు ఓడిపోతారు అన్నదాని విషయంపై కొన్ని వేలు బెట్టింగ్ జరుగుతుందని అనంతరం మ్యాచ్ స్టార్ట్ అయినప్పటి నుంచి అయిపోయేంతవరకు ఓ ఓవర్‌లో ఎంత కొడతాడు..ఎన్ని సిక్స్‌లు కొడతాడు.. ఎన్ని ఫోర్లు కొడతాడు..ఎన్ని వికెట్లు తీస్తాడు..అనేదానిపై జోరుగా బెట్టింగ్ సాగుతుంది. అలాగే క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న యువకులు డబ్బు ఎలా ఎవరి చేతికి ఇవ్వాలి..గెలిచిన తర్వాత ఎవరి నుంచి ఎక్కడ తీసుకోవాలి కిరాణ షాపుల్లో ఎలా తీసుకోవాలనేది బెట్టింగ్ రాయుళ్లకే తెలుసు. యువత బెట్టింగ్‌కు అలవాటు పడి పక్కదోవ పడుతున్నారని తల్లిదండ్రులు,ప్రజలు ఆరోపిస్తున్నారు. కొందరు యువకులు ఇంట్లో తల్లిదండ్రులు లేని సమయంలో కొంత డబ్బును దొంగలించుకుని ఈ క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్నారు. మరికొందరు భార్య కూలీ పనులు చేసి దాచుకున్న డబ్బును బార్యను బెదిరించి తీసుకుని బెట్టింగ్‌కి పాల్పడుతున్నారు. ఏమైనా గట్టిగా అడిగితే చితకబాదుతున్నారని అందుకని నోరు మెదపకుండ ఉన్నామని కుటుంబ సభ్యులు మొర పెట్టుకుంటున్నారు. యువకులు ఈ బెట్టింగ్ మాయలో పడి ఎప్పుడు ఇంటికి వస్తారో..ఇంటి నుంచి ఎప్పుడు వెళతారో..తెలియక తల్లిదండ్రులకు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ విషయంపై పోలీసులు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా రక్షకభటులు మొద్దునిద్రను వీడి ఎక్కడ క్రికెట్ బెట్టింగ్ జరుగుతుందో అక్కడ నిఘా ఉంచి తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రాంనగర్ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే

మద్దికెర,మే 26,ప్రభాతవార్త : మండల కేంద్రమైన మద్దికెరలోని రాంనగర్‌లో రూ.53లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్డును శుక్రవారం నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ మండల కేంద్రంలో ఎన్నో ప్రభుత్వాలు..ఎంతోమంది పాలకులు..వచ్చినా మా రోడ్డు బాగుపడలేదని ప్రతి ఎలక్షన్ ముందు రాంనగర్ వాసులు వారి గోడును వినిపించేవారని అందరిలాగే వైసిపి ప్రభుత్వం ముందు వారి గోడును వినిపించారన్నారు. మా ప్రభుత్వ హయాంలో రామ్‌నగర్ కాలనీ రూపురేకలు మారుస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. హామీ ఇచ్చిన కొన్ని నెలల్లోనే రోడ్డు సమస్యతో పాటు నీటి సమస్య..పారిశుద్య సమస్య..విద్యుత్ సమస్య వంటి అనేక సమస్యలను తీర్చిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనన్నారు. మాటిచ్చామంటే నెరవేర్చే ప్రభుత్వం మాదేనని అర్హులైన ప్రతిపేదవాడికి న్యాయం చేయడమే వైసిపి ప్రభుత్వం లక్ష్యమన్నారు. అనంతరం రాంనగర్ కాలనీలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. కాలనీలో ఇంకా ఏవైన సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డైరెక్టర్ రేలంపాడు వెంకటేశ్వర్లు,జడ్‌పిటిసి మురళీధర్‌రెడ్డి,మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి,సహకార సంఘం చైర్మన్,మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మల్లికార్జున,ఎంపిపి అనిత యాదవ్,సర్పంచ్ బండారు సుహాసిని,పంచాయతీ సలహాదారుడు ఆంజనేయులు,మాజీ ఎంపిటిసి డిఎస్,ఎంపిటిసిలు అంజి,చిట్టి,వార్డుమెంబర్లు ప్రసాద్,సుధా,సోములతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

6

ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల్లో 12 మంది విద్యార్థులు డీబార్

1318 మంది విద్యార్థులు గైర్హాజరు

నంద్యాల విద్య, మే 26, ప్రభాతవార్తఃఽ ఉమ్మడి కర్నూలు జిల్లాలో శుక్రవారం జరిగిన ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల్లో మొదటి సంవత ్సరం విద్యార్థులు 8 మంది, రెండవ సంవత ్సరం విద్యార్థులు నలుగురు మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతూ మొత్తం 12 మంది విద్యార్థులు డీబార్ అయినట్లు ఆర్ఐఒ గురువయ్యశెట్టి తెలిపారు. మొదటి సంవత ్సరం 87 పరీక్షా కే ంద్రాల్లో జనరల్ విద్యార్థులు 13765 మంది ధరకాస్తు చేసుకోగా 13007 మంది హాజరయ్యారు. 758 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 915 మంది ధరఖాస్తు చేసుకోగా 850 మంది పరీక్షకు హాజరయ్యారు. 65 మంది గైర్హాజరయ్యారు. కోసగి ప్రభుత్వ జూనియర్ కళాశాలో మొదటి సంవత ్సరం 8 మంది విద్యార్థ ్లు మాస్‌కాపీయింగ్ పాల్పడగా డీబార్ చేశారు. రెండవ సంవత ్సరం జనరల్ విద్యార్థులు 6329 మంది ధరఖాస్తు చేసుకోగా 5862 మంది పరీక్షకు హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 653 మంది ధరఖాస్తు చేసుకోగా 620 మంది పరీక్షకు హాజరయ్యారు. 28 మంది గైర్హాజరయ్యారు. ఆదోని సాయి జూనియర్ కళాశాలలో పరీక్షలు రాస్తున్న నలుగురు విద్యార్థులను మాల్‌ప్రాక్టిస్‌కు పాల ్పడుతుండగా డీబార్ చేశారు. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని పరీక్ష కేంద్రాలను ఆర్ఐఒ 5 సెంటర్లు, డివిఇఒ 13, హెచ్‌పిసి 9, డిఇసి 8, ఫ్లయింగ్‌స్క్వాడ్ 29, సిట్టింగ్‌స్క్వాడ్ 16, కస్టోడియన్ అధికారులు 22 పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు మిగతా ప్రాంతాల్లో ప్రశాంతంగా జరిగినట్లు ఆర్ఐఒ గురువయ్య శెట్టి తెలిపారు.

కలెక్టరు సంతకాన్ని పోర్జరీకి పాల్పడిన నిందితుడు అరెస్టు

నంద్యాల క్రైం, మే 26, ప్రభాతవార్తఃఽ కలెక్టరు సంతకాన్ని పోర్జరీకి పాల్పడిన నిందితుడు సాయబోయిన ఉపేంద్రను అరెస్టు చేసి అతని నుండి డెల్ కంపెనీకి చెందిన ల్యాబ్‌ట్యాప్, ఒక ప్రింటర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల జిల్లా కేంద్రమైన ఎస్పీ కార్యాలయంలో నిందితున్ని అరెస్టు, వివరాలను వెల్లడించారు. సాయబోయిన ఉపేంద్ర సంజామల గ్రామం 2008 నుంచి 2010 వరక సంజామల మండలంలో తహశీల్దార్ కార్యాలయంలో చిన్న చిన్న కంప్యూటర్ పనులు చేస్తు రెవిన్యూ రికార్డుల మీద అవగాహన తెచ్చుకున్నాడు. జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాల గ్రామంలోని బుక్కాపురం బొందిలి సుబాష్‌సింగ్ యొక్క చుక్కల భూమి సర్వేనం.373/ఏ, 373/బి1ని తన భార్య, బావమర్ది పేర డబ్బులు తీసుకొని అన్‌లైన్‌లో ఎక్కించారని తెలిపారు. అదే క్రమంలో మహానంది మండలం బుక్కాపురం గ్రామానికి చెందిన సంగా చిన్నయ్య వక్ ్ఫబోర్డు భూమి నుండి పట్టాభూమిగా చేస్తానని అన్‌లైన్‌లో ఎక్కించడానికి నాటి తేది నుండి కలెక్టరు ప్రొసిడింగ్ కాపీ పాతది తీసుకొని అందులో సంతకం, వివరాలు, మరియు జాయింట్ కలెక్టరు సంతకం ఎండార్స్‌మెంట్‌ను తన సొంత ట్యాబ్ ప్రింటర్ ద్వారా పోర్జరీచేసి డాక్యుమెంటు తయారుచేసి వాటిని ఓరిజినల్ డాక ్యమెంటుగా తయారు చేశారన్నారు. 2018 నుంచి జిల్లాలోని పలు మండలాల్లో అవకతవకలకు పాల్పడినట్లు దర్యాప ్తులో తేలిందన్నారు. అదేవిధంగా మహానంది మండలం యు బొల్లవరం గ్రామానికి చెందిన శీనయ్య అనే వ్యక్తి కి చెందిన సర్వేనం.486/2లో 2.66 ఎకరాల వక్ ్ఫబోర్డు భూమిని నిషేధి జాబితా నుంచి తొలగిస్తానని కలెక్టరు యొక్క ప్రొసిడింగ్ కాపీని తన ల్యాబ్‌ట్యాబ్‌తో తయారుచేసి కలెక్టరు సంతకాన్ని పోర్జరీ చేసి తప్పుడు పత్రాన్ని సృష్టించారని తెలిపారు. తహశీల్దార్ జనార్థన్‌శెట్టి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సైవైరెడ్డి స్కూల్ వద్ద అరెస్టు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ డి వెంకటరాముడు, ఏఏఒ నిజామోద్దిన్, డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, సిఐలు రవీంద్ర, సెబ్ అధికారి శ్రీధర్, ఎస్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్ వాలీబాల్ క్రీడకు జాతీయస్థాయి గుర్తింపు తేస్తా - టీజి భరత్

కర్నూలు న్యూసిటి, మే 26, ప్రభాతవార్తఃఽ హ్యాండ్ వాలీబాల్ క్రీడకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేందుకు తన వంతు కృషిచేస్తానని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ టీజి భరత్ అన్నారు. కర్నూలునగరంలోని గని గ్రౌండ్‌లో యాత్‌అధ్వర్యంలో నిర్వహించిన హ్యాండ్‌వాలీబాల్ సీజన్-4 టోర్నమెంటు పోటీలకు ముఖ్య అతిథిగా హాజరయి పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈపోటీల నిర్వహణకు మాజీ టిజివి సంస్థల తరుపున రూ.2 లక్షలు ఖర్చుచేశామన్నారు. కర్నూలు ఏ క్రీడల అభివృద్దికైనా తమ సహకారం పూర్తిస్థాయిలోఉంటుందన్నారు. ఈపోటీల్లో గెలుపొందిన మొదటి విజేతకు టిజివి సంస్థల తరుపున రూ,15 వేలు, రెండవ విజేతకు రూ.10 వేలు నగదు బహుమతి అందిస్తామని ప్రకటించారు. క్రీడలను చక్కగా నిర్వహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు. యువత ఏదో ఒక క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచిన వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడ ప్రాధాన్యం ఉంటుందన్నారు. క్రీడలకు తమ సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు ఇమ్రాన్, కలాం బాయి, జహింగీర్, ముక్తార్, టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి- జిల్లా కలెక్టర్

ఎమ్మిగనూరు, మే26 ప్రభాతవార్త:కేంద్ర, రాష్ట్రంలోని ప్రభుత్వాలు అందించే పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా సృజనా తెలిపారు. శుక్రవారం ఎమ్మిగనూరు మండల పరిధిలోని కందనాతి ప్రాజెక్ట్ పరిధిలోని గ్రామాల రైతులకు ప్రదాన మంత్రి కృషి సంచాయి యోజన ఆధ్వర్యంలో ఉత్పదాకత పెంపుదల పిఎస్ఐ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ పనిముట్లును పంపిణి చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కందనాతి ప్రాజెక్ట కడివెళ్లి మైక్రో వాటర్ షెడ్ గ్రామాలు వాటి అవాస గ్రామలోని రైతులకు పంట దిగుబడి పెంచేదుకుగాను వాటర్ షెడ్ అభివృద్ది కాంపొనెంట్ ప్రధాన మంత్రి ద్వారా రైతులకు అవసరమైన వ్యవసాయమైనా పనిముట్లును రైతలకు అందిచడం జరిగింది, అందులో భాగంగా కందనాతి, మసీదపురం, వెంకటగిరి, మాస్‌మాన్‌దొడ్డి, కడివెళ్ల, ఎస్ నాగలపురం గ్రామాలకు చెందిన 310 రైతులు లబ్ది పోందారు. ఉత్పాదకత పెంపుదల క్రింద రూ 1.58 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అందులో మొదటి విడితగా రూ 64 లక్షలు మంజురు అయాయిని అందులో రైతులు వాటా క్రిందా ఎస్ఎస్‌టి 10 శాతం బిసి, ఇతర కూలలకు 20 శాతం మేర వారికి పనిముట్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా రైతులకు తైవాన్ స్పెయర్లు, ఆయిల్ ఇంజిన్ టార్పాలిన్లు, వాటర ్ క్యారియింగ్ పైపులు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయిని కావునా రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వాటర్ షెడ్ కమిటి చైర్మన్ బుడ్డన్న,ద్వామా పిడి అమర్నాథ్ రెడ్డి,ఎడి ఖాదార్, ఎఒ మహేశ్వర రెడ్డిల, తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు పకడ్బంది ఏర్పాట్లు

టెలి కాన్ఫరెన్స్‌లో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు, మే 26, ప్రభాతవార్త : ఈ నెల 30వ తేదీన పత్తికొండకు ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా పకడ్బంది ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు. శుక్రవారం